# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 23 డిసెంబర్ 2024

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ఎగ్మోర్ రైలులో మంటలు

2

## చంద్రబాబు మనవడు దేవాన్స్ ప్రపంచ రికార్డ్

2

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ నుంచి ధృవీకరణ పత్రం

సంపుటి: 14, సంచిక: 264 పేజీలు 8, వెల: 4.00

## ఎన్నికల్లో పారదర్శకతకు
# ఈసీకి భయమెందుకు!

**అభ్యర్థులపై వీడియో రికార్డింగుల వెల్లడిపై నిషేధం**

- ఎన్నికల నిబంధనల్లో ఈసీ భారీ మార్పులు
- ఇక నుంచి పోలింగ్‌కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను, వెబ్ కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం
- పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు విఘాతం
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ డిసెంబర్ 22 (నిఘా న్యూస్)** ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం (ఈసీ) మార్పులు చేసింది. ఇక నుంచి పోలింగ్‌కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను, వెబ్‌కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. ఎన్నికల్లో పారదర్శకతకు ఇది విఘాతమని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను శుక్రవారం కేంద్ర న్యాయశాఖ సవరించింది. ఈ సవరణకు ఓ కోర్టు కేసు కారణమని ఈసీతోపాటు న్యాయశాఖ వేర్వేరుగా వివరణ ఇచ్చాయి. కొత్త సవరణతో ఎలక్ట్రానిక్ రికార్డులు మినహా ఇతర పత్రాలు, డాక్యుమెంట్లు తనిఖీకి అందుబాటులో ఉంటాయి. పోలింగ్ బూత్‌లలోని ..మిగతా 2లో

2

**ఈసీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం**

బీజేపీ ప్రభుత్వంపై ఖర్గే ఫైర్

## మోదీకి కువైట్ అత్యున్నత పురస్కారం

**ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ఇరు దేశాలు ఫోకస్**

**భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మరో అరుదైన గౌరవం**

**అత్యున్నత పౌర పురస్కారంతో సత్కరించిన కువైట్ రాజు**

**న్యూఢిల్లీ డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ ద గ్రేట్' అందుకున్నారు. కువైట్ రాజు షేక్ మేషాల్ అల్-అహ్మద్ అల్-జబేర్ అల్-సబా ఈ అవార్డు అందజేశారు. అనంతరం రెండు దేశాల మధ్య సంబధాలు బలోపేతం చేసేలా ఇరువురు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతంతోపాటు ఫార్మా, ఐటీ, ఫిన్‌టెక్, సెక్యూరిటీ. ఇంధనరం వంటి కీలక రంగాల్లో సహకారంపై చర్చించినట్లు ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఇది అద్భుతమైన భేటీ. ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడటానికి తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాం. ఇరుదేశాల మధ్య సాధారణ భాగస్వామ్యాన్ని వ్యూహాత్మక ..మిగతా 2లో

## అబద్ధాలు చెబుతున్న అల్లు అర్జున్?

**సంచలన విషయాలు వెల్లడించిన పోలీసులు**

**సంధ్య థియేటర్ ఘటనపై సీపీ కామెంట్స్**

హైదరాబాద్ డిసెంబర్ 22 (నిఘా న్యూస్) సంధ్య థియేటర్ ఘటనపై శనివారం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్‌తో ఈ వ్యవహారం మరోసారి తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాఫిక్‌గా మారింది. అల్లు అర్జున్ అత్యుత్సాహం, పోలీసుల మాట వినకపోవటం వల్లే రేవతి అనే మహిళ ..మిగతా 2లో

## సినీ ఇండస్ట్రీపై పగబట్టిన సీఎం రేవంత్

**కేంద్రమంత్రి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్ డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** సినీ ఇండస్ట్రీపై సీఎం రేవంత్ పగబట్టారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని మండిపడ్డారు. సంధ్య థియేటర్ ఘటనలో మహిళ మృతిచెందడం బాధాకరమన్నారు. ఆ విషయాన్ని అందరూ ఖండించారన్నారు. శ్రీతేజ్ కోలుకోవాలని అంతా కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఎంఐఎంతో కలిసి సినిమా లెవల్‌లో సీఎం కథ అల్లారంటూ విమర్శించారు. సమస్య ముగిసిన తర్వాత కూడా సీఎం మళ్లీ లేవనెత్తారని తప్పుబట్టారు. అసెంబ్లీ వేదికగా ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేశారన్నారు. గురుకుల విద్యార్థుల మరణాలపై ..మిగతా 2లో

## రాహుల్ గాంధీకి యూపీ కోర్టు సమన్లు

**కుల గణనపై చేసిన వ్యాఖ్యలకు కోర్టు నోటీసులు**

**న్యూఢిల్లీ డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి బిగ్ షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కులగణనపై ఆయన చేసిన వ్యాఖ్యలకు గాను ఉత్తరప్రదేశ్‌లో బరేలీ జిల్లా కోర్టు నోటీసులు జారీ చేసింది. జనవరి 7న కోర్టులో హాజరుకావాలని పేర్కొంది. ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై పంకజ్ పాఠక్ అనే వ్యక్తి కోర్టులో పిటిషన్ వేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు దేశంలో విభజన, అశాంతిని ప్రేరేపించే అవకాశం ఉందని, న్యాయపరంగా జోక్యం తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆరోపిస్తూ పిటిషన్‌లో పేర్కొన్నారు. ముందుగా ప్రత్యేక ఎంపీ, ఎమ్మెల్యే ..మిగతా 2లో

## తప్పు చేస్తే ఎవరికైనా శిక్ష తప్పదు

**ఎదిగిన కొద్దీ హీరోలు ఒదిగి ఉండాలి**

**ప్రజల ప్రాణాలే మాకు ముఖ్యం: తెలంగాణ డీజీపీ**

2

**అల్లు అర్జున్ ఇంటిపై రాళ్లు విసిరిన**

## ఓయూ జేఏసీ నాయకులు

**హైదరాబాద్ డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఓయూ జేఏసీ విద్యార్థి సంఘాల ఆందోళనతో జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. రేవతి మరణానికి అల్లు అర్జునే కారణమంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మృతురాలు రేవతి కుటుంబానికి వెంటనే రూ.కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్ ..మిగతా 2లో

**దాడిని ఖండించిన**

## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** సినీ ప్రముఖుల ఇండ్లపై దాడి చేయడాన్ని సీఎం సీఎం రేవంత్ రెడ్డి ఖండించారు. రాష్ట్రంలోనూ శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని డీజీపీ, నగర పోలీస్ కమిషనర్‌లను ఆదేశిస్తున్నట్లు ఆదివారం 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)'లో చేసిన పోస్టులో తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. అలాగే సంధ్య థియేటర్ ఘటన విషయంలో ..మిగతా 2లో

## వడ్డీతో సహా... ఆ డబ్బులు కట్టండి!

**రామ్ గోపాల్ వర్మకు ఏపీ సర్కారు షాక్**

**అమరావతి డిసెంబర్ 22 (నిఘా న్యూస్)** వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ రోజుకో రకంగా వార్తల్లో నిలుస్తున్నారు. సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లపై అభ్యంతరకర పోస్ట్‌ల కేసులో హైకోర్టులో ఆయన ఊరట లభించింది. కానీ, ఇప్పటికే వ్యూహం సినిమాలో పలువురు టీడీపీ నేతల ఫోటోలు ఉపయోగించి ..మిగతా 2లో

## అంగీకార శృంగారం రేప్ కాదు

**వేధింపుల కోసం చట్టాన్ని వాడుకోవద్దు.. ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు**

**న్యూఢిల్లీ డిసెంబర్ 22 (నిఘా న్యూస్)** పరస్పర అంగీకారంతో జరిగిన శృంగారాన్ని లైంగిక దాడిగా పరిగణించలేమని ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. చట్టంలోని సెక్షన్లను కొందరు పురుషులను వేధించేందుకు ఉపయోగిస్తున్నారని స్పష్టం చేసింది. తనపై నమోదైన రేప్ కేసును కొట్టివేయాలంటూ ఓ యువకుడు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ చంద్రధారి సింగ్‌తో కూడిన ధర్మాసనం యువతి ఉద్దేశ పూర్వకంగానే కేసు పెట్టినట్టు స్పష్టమవుతున్నదని పేర్కొంది. ఈ మేరకు యువకుడిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని పోలీసులను ఆదేశించింది. కేసు విచారణ, తీర్పు సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి ..మిగతా 2లో

2

## ప్రకాశం జిల్లాలో భూకంపం

**24 గంటల్లో 2 సార్లు కంపించడంపై స్థానికుల్లో ఆందోళన**

## ఎన్నికల్లో పారదర్శకతకు ఈసీకి భయమెందుకు!

మొదటి పేజీ తరువాయి...

సీసీ టీవీ కెమెరాల తనిఖీవల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతోందని, అందుకే నిషేధం విధించామని ఈసీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఫుటేజ్‌ను వినియోగించుకుని కృత్రిమ మేధ ద్వారా నకిలీ వీడియోలను తయారు చేస్తున్నారని తెలిపాయి. రూల్ 93కి సవరణ తర్వాతా అభ్యర్థులకు ఎలక్ట్రానిక్ రికార్డులు అందుబాటులో ఉంటాయని, కానీ ఇతరులు తనిఖీ చేయడానికి అనుమతి ఉండదని వివరించాయి. హరియాణా ఎన్నికలకు సంబంధించిన అన్ని రికార్డులను మహమ్మద్ ప్రాచా అనే వ్యక్తికి షేర్ చేయాలని ఇటీవల పంజాబ్ అండ్ హరియాణా హైకోర్టు ఆదేశించింది. రూల్ 93 (2)లో పత్రాలు, డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ రికార్డులనే విభజన లేనందున అన్ని రికార్డులను ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే దీనిని ఈసీ వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిబంధనలకు సవరణ చేసింది.

**ఈసీ ఎందుకు భయపడుతోంది: కాంగ్రెస్**

అయితే ఎన్నికల నిబంధనను మార్చడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పారదర్శకతకు ఈసీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించింది. ఈ సవరణను న్యాయపరంగా సవాలు చేస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ శనివారం స్పష్టం చేశారు. కోర్టు తీర్పును పాటించాల్సిన ఈసీ, అందుకు విరుద్ధంగా నిబంధనలకు సవరణ చేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.

## ఎగ్మోర్ రైలులో మంటలు

**హైదరాబాద్ డిసెంబర్ 22 (నిఘా న్యూస్)** కాచిగూడ నుంచి చెన్నై వెళ్తున్న ఎగ్మోర్ రైలులో అకస్మాతుగా మంటు అంటుకున్నాయి. బీ4 బోగీలో మంటలు చెలరేగాయి. గద్వాల రైల్వే స్టేషన్‌లో ఈ ప్రమాదం జరిగింది. అయితే వెంటనే అధికారులు అప్రమత్తమవడంతో పెద్ద ప్రమాదం ఏమీ జరగలేదు. మంటల గురించి తెలుసుకున్న అధికారులు ప్రయాణికులను వెంటనే రైలు దింపేశారు. మంటలను అదుపులోకి ఆర్పేందుకు ప్రయత్నాలు చేశారు. అయితే ఫైర్ ఎలా అంటుకున్నాది అనే వివరాలు మాత్రం ఇంకా తెలియలేదు. ప్రస్తుతం ట్రైన్ ఇంకా గద్వాల్ స్టేషన్‌లోనే ఉంది. పూర్తిగా రైలును చెక్ చేసి ఇంకేం ప్రమాదం లేదని తెలిసాకనే ప్రయాణించడానికి సిగ్నల్ ఇస్తామని అధికారులు చెబుతున్నారు. దీనికి కొంత సమయం పడుతుందని.,దీని కారణంగా కాచిగూడ-చెన్నై ఎగ్మోర్ ట్రైన్ ఆలస్యంగా నడుస్తుందని చెప్పారు.

## రాహుల్ గాంధీకి యూపీ కోర్టు సమన్లు

మొదటి పేజీ తరువాయి...

కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దీనిపై విచారణ తిరస్కరణకు గురైంది. ఆ తరువాత ఆయన జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం రాహుల్‌గాంధీకి నోటీసులు పంపించింది. ఇదిలాఉండగా లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్‌లో రాహుల్‌గాంధీ మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఆర్థిక, సంస్థాగత సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు చెందినవారు ఎంతమంది ఉన్నారో తెలుసుకునేందుకు మొదటగా కులగణన నిర్వహిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఆర్థిక, సంస్థాగత సర్వే నిర్వహిస్తామని తెలిపారు. అయితే ఈ వ్యాఖ్యలపైనే పిటిషనర్ కోర్టుకు వెళ్లినట్లు జాతీయ మీడియా వెల్లడించింది.

## వడ్డీతో సహా... ఆ డబ్బులు కట్టండి!

మొదటి పేజీ తరువాయి...

వ్యంగంగా చూపినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కానీ రామ్ గోపాల్ వర్మ మాత్రం ఈ కేసు విచారణకి హాజరు కావడం లేదు. అయితే, ఈ కేసుని మరింత లోతుగా విచారిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ క్రమంలో మరోసారి రామ్ గోపాల్ వర్మకి కూటమి సర్కారు షాక్ ఇచ్చింది. వ్యూహం సినిమాని ఏపీలో ప్రసారం చెయ్యడానికి ఏపీ ఫైబర్ నెట్‌కు విక్రయించగా, ఈ క్రమంలో సినిమాకి వ్యూస్ లేక పోయినా రూ. 1.15 కోట్లు చెల్లించినట్లు గుర్తించారు. దీంతో ప్రభుత్వం వ్యూహం చిత్ర యూనిట్ ఈ సొమ్ము వడ్డీతో సహా చెల్లించాలని నోటీసులు ఇచ్చింది. ఒకవేళ 15 రోజుల్లో ఈ డబ్బు చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

## ప్రకాశం జిల్లాలో భూకంపం

**హైదరాబాద్ డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంపనలు ఎక్కువగా చోటుచేసుకోవడం కలవరపాటుకు గురిచేస్తోంది. తాజాగా ఇవాళ ప్రకాశం జిల్లాలో మరోసారి భూకంపం సంభవించింది. 24 గంటల్లో రెండోసారి జిల్లాలో భూమి కంపించడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇవాళ ముండ్లమూరు మండలంలో సెకన్ పాటు భూమి కంపించింది. ముండ్లమూరు, సింగన్నపాలెం, మారెళ్లలో ప్రకంపనలు రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా భూమి కంపించడంతో ఏం జరిగిందో తెలియక ఇళ్లలో నుంచి బయటకు వచ్చామని స్థానికులు తెలిపారు.శనివారం కూడా ఇదే ప్రాంతంలో ముండ్లమూరు, తాళ్లూరు మండాల్లో రెండు సెకన్ల పాటు భూమి కంపించంతో ప్రజలు ఆందోళనకు గురైయ్యారు. ముండ్లమూరు, పసుపుగల్లులో వేంపాడు, మారెళ్ల, తూర్పు కంభంపాడు, తాళ్లూరు, శంకరాపురం, పోలవరం, గంగవరం, రామభద్రాపురం, శంకరాపురంలో భూకంపం సంభవించింది. ఈ నేపథ్యంలోనే ముండ్లమూరు పాఠశాల నుంచి విద్యార్థులు బయటకు పరుగులు తీశారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఉద్యోగులు బయటకు వచ్చారు. పలు గ్రామాల్లో రెండు సెకండ్లపాటు భూకంపం సంభవించడంతో ఇళ్లలోని వస్తువులన్ని కదిలాయి. ఈరోజు కూడా భూప్రకంపనలు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.భూప్రకంపనలపై దృష్టిసారించిన ప్రభుత్వం: ప్రకాశం జిల్లాలో వరుస భూప్రకంపనలపై ప్రభుత్వం దృష్టి సారించింది. దర్శి నియోజకవర్గంలో భూ ప్రకంపలపై మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరచుగా ఆ ప్రాంతంలో భూ ప్రకంపనలు ఎందుకు వస్తున్నాయో డిజాస్టర్ మేనేజ్మెంట్‌తో మాట్లాడి తెలుసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలతో కూడా చర్చించాలని సూచించారు. భూ ప్రకంపనలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. భూప్రకంపనలపై ప్రజలు ధైర్యంగా ఉండాలని భయభ్రాంతులకు గురికావద్దని విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు మనవడు దేవాన్స్ ప్రపంచ రికార్డ్

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ నుంచి ధృవీకరణ పత్రం

**హైదరాబాద్ డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు, మంత్రి నారా లోకేష్ తనయుడు దేవాన్స్ చదరంగంలో ప్రపంచ రికార్డ్ సృష్టించారు. వేగంగా పావులు కదపడంలో నారా దేవాన్స్ ప్రపంచ రికార్డు నెలకొల్పారు. 9 ఏళ్ల నారా దేవాన్స్ వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ - 175 పజిల్స్" ప్రపంచ రికార్డు కైవసం చేసుకున్నారు. ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ నుంచి అధికారిక ధృవీకరణను దేవాన్స్ అందుకున్నారు. దేవాన్స్ ఘనత పట్ల నారా కుటుంబం హర్షం వ్యక్తం చేస్తోంది.

**"చెక్‌మేట్ మారథాన్" పేరుతో ప్రపంచ రికార్డు**

వ్యూహాత్మకమైన ఆటతీరు, థ్రిల్లింగ్ ప్రదర్శనతో యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్స్ చెక్‌మేట్ మారథాన్ పేరుతో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఈ రికార్డ్‌లో దేవాన్స్ క్రమక్రమంగా సవాలు చేసే చెక్‌మేట్ పజిళ్ల క్రమాన్ని పరిష్కరించాడు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుంచి ఎంపిక చేసిన 5334 సమస్యలు, కలయికల ద్వారా ఈ పోటీని రూపొందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాన్స్ ఈ రికార్డును సాధించగలిగాడు. ఇటీవల దేవాన్స్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు. అతను 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం నిమిషం 43సెకన్లలో పూర్తి చేసాడు. 9 చెస్ బోర్డ్‌లను కేవలం 5 నిమిషాల్లో అమర్చాడు. మొత్తం 32 ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు. దేవాన్స్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టుదల, కృషి ద్వారా తమ కలలను సాధించవచ్చని దేవాన్స్ నిరూపించాడు. ఇది భారతీయ పిల్లల అపారమైన ప్రతిభకు, వారిలో దాగివున్న అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునక. సరైన ఎక్స్‌పోజర్, మార్గదర్శకత్వంతో పిల్లలు ఉన్నత స్థానానికి చేరుతారనడానికి దేవాన్స్ నిదర్శనమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. హర్షం వ్యక్తం చేసిన లోకేశ్. దేవాన్స్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం తాను ప్రత్యక్షంగా చూశానని తండ్రి, రాష్ట్ర మంత్రి లోకేష్ ఈ ఘనత పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేవాన్స్ ఈ క్రీడను ఎంతో ఇష్టంగా స్వీకరించాడని తెలిపారు. అతను గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుంచి ప్రేరణ పొందాడని వెల్లడించారు. దేవాన్స్‌కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ ఈవెంట్ కోసం దేవాన్స్ గత కొన్ని వారాలుగా రోజుకు 5-6 గంటల పాటు శిక్షణ పొందుతున్నాడన్నారు. దేవాన్స్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థి అని ఆయన కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి చెప్పారు. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన మానసిక చురుకుదనం దేవాన్స్ సొంతమని తెలిపారు. అతని చదరంగం ప్రయాణంలో ఇదొక మైలురాయి అని వెల్లడించారు.

# తప్పు చేస్తే ఎవరికైనా శిక్ష తప్పదు

## ఎదిగిన కొద్దీ హీరోలు ఒదిగి ఉండాలి ప్రజల ప్రాణాలే మాకు ముఖ్యం : తెలంగాణ డీజీపీ

**హైదరాబాద్ డిసెంబర్ 22 (నిఘా న్యూస్)** సంధ్య థియేటర్ వద్ద పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అల్లు అర్జున్ సినిమా హీరో అయి ఉండొచ్చు, కానీ ఓ పౌరుడిగా బాధ్యతాయుతంగా ఉండాలని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. అల్లు అర్జున్‌కి మేం వ్యతిరేకం కాదు. కానీ ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే చట్టప్రకారం యాక్షన్ తీసుకుంటాం. థియేటర్ వద్ద ఆ రోజు జరిగిన సంఘటన దురదృష్టకరం అన్నారు.

**నటీనటులు పరిస్థితులు అర్థం చేసుకోవాలి**

కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో భరోసా కేంద్రాన్ని డీజీపీ జితేందర్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులు ఎవరికీ వ్యతిరేకం కాదు. పౌరుల రక్షణ, భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తాం. అల్లు అర్జున్ సినిమా హీరో కావొచ్చు. బయట మాత్రం ఆయన ఓ సాధారణ పౌరుడు. ప్రతి పౌరుడు తమ వంతుగా బాధ్యతాయుతంగా ప్రవర్తించడం ఎంతైనా అవసరం. క్షేత్రస్థాయిలో పరిస్థితులు అర్థం చేసుకుని మసలుకోవాలి. సినిమా ప్రమోషన్లు, ఈవెంట్ల కంటే మాకు ప్రజల భద్రతే ముఖ్యం. ప్రజల ప్రాణాల కంటే సినిమా ఈవెంట్లు ముఖ్యమైన విషయం కాదు. చట్టాన్ని అతిక్రమిస్తే ఎవరిపై అయినా చర్యలు తప్పవు. అల్లు అర్జున్‌కు తాము వ్యతిరేకం కాదని' స్పష్టం చేశారు.

సినిమా నటులైనప్పటికీ బయట వీరు సాధారణ పౌరుల్లా వ్యవహరించాలి. సినీ నటుడు మోహన్ బాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయన విషయం కుటుంబ సమస్య కానీ, జర్నలిస్టుపై దాడితో మోహన్ బాబుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. పరిమితులకు లోబడి, పరిస్థితిని అర్థం చేసుకుని వ్యవహరిస్తే ఎవరికీ ఏ సమస్యా ఉండదు. లేనిపక్షంలో కేసుల్లో ఇరుక్కుని ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

**మధ్యంతర బెయిల్ రావడంతో అల్లు అర్జున్ విడుదల**

సంధ్య థియేటర్ వద్ద పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4న తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ సికింద్రాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. కొన్ని రోజుల కిందటితో పోల్చితే బాలుడి పరిస్థితి కొంచెం మెరుగైందని హాస్పిటల్ శనివారం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. చిక్కడపల్లి పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి అల్లు అర్జున్ సహా కొందరు నిందితుల్ని అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు రెండు వారాల రిమాండ్ విధించగా చంచల్ గూడ జైలుకు తరలించారు. హైకోర్టుకు వెళ్లడంతో నటుడికి నాలుగు వారాల మధ్యంతర బెయిల్ రావడంతో జైలు నుంచి విడుదలయ్యారు.

**ప్రైవేట్ బాడీ గార్డ్స్, బౌన్సర్లు హద్దుల్లో ఉండాలి..**

బౌన్సర్లు, ప్రైవేట్ బాడీ గార్డ్స్ పేరుతో చట్టానికి వ్యతిరేకంగా ఎవరిపైనైనా దాడులు, బెదిరింపులు చేస్తే క్రిమినల్ కేసులతో జైలు ఊచలు లెక్కించాల్సి వస్తుందని తెలంగాణ పోలీసులు హెచ్చరించారు. బౌన్సర్లకైనా,ప్రైవేట్ బాడీ గార్డ్స్ కైనా పరిమితులు ఉంటాయని, నిబంధనలు అతిక్రమిస్తే కేసులు వెంటాడుతాయని స్పష్టం చేశారు.

# అబద్ధాలు చెబుతున్న అల్లు అర్జున్?

మొదటి పేజీ తరువాయి...

చనిపోవటమే కాకుండా ఆమె కుమారుడు చావు బతుకుల మధ్య పోరాడుతున్నారని రేవంత్ అసెంబ్లీ వెల్లడించారు. రేవంత్ కామెంట్లపై అల్లు అర్జున్ సైతం స్పందించారు. శనివారం రాత్రి ప్రెస్‌మీట్ పెట్టిన ఆయన సీఎం వ్యాఖ్యలు బాధ కలిగించాయని చెప్పారు. పోలీసులు పర్మిషన్ ఇస్తేనే తాను థియేటర్‌కు వెళ్లాలని రేవతి చనిపోయిన విషయం తనకు మర్నాడు తెలిసిందన్నారు. కాగా, అల్లు అర్జున్ చేసిన ఈ కామెంట్లపై తాజాగా హైదరాబాద్ సీపీ కీలక విషయాలు వెల్లడించారు. ఆ రోజు థియేటర్ వద్ద ఏం జరిగిందో మీడియాకు తెలిపారు. అందుకు సంబంధించిన వీడియో దృష్యాలను కూడా మీడియాకు చూపించారు. ప్రత్యక్ష సాక్షి, డ్యూటీలో ఉన్న చిక్కడపల్లి ఏసీపీ రమేష్ ద్వారా జరిగిన విషయాన్ని వెల్లడించారు. ఏసీపీ రమేష్ ఏం చెప్పారో ఆయన మాటల్లోనే, 'అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్‌కు ముందు తెలియజేశాం. ఒక లేడీ చనిపోయారు.. ఓ పిల్లాడు తీవ్ర గాయాల పాలయ్యాడు.. పరిస్థితి కంట్రోల్‌లో లేదని చెప్పాం. మీకు ఇబ్బంది ఉంటుంది అని చెప్పాం. ముందు అల్లు అర్జున్ మేనేజర్ మమ్మల్ని కలవనివ్వలేదు. మేం అల్లు అర్జున్‌కు చెబుతామని సంతోష్ అన్నారు. కానీ వారు వెళ్లలేదు. అదే సమయంలో మా డీసీపీ సార్ వచ్చారు. డీసీపీ సూచనతో వాళ్లను నెట్టుకుంటూ నేను అల్లు అర్జున్ వద్దకు వెళ్లాను. అల్లు అర్జున్ చెవిలో చెప్పాను. ఓ లేడీ

చనిపోయిందని, పిల్లాడు గాయపడ్డాడని చెప్పాను. పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఉందని, పోలీసులు రూట్ క్లియర్ చేశామని ఆయనకు చెప్పాం. అయినా అల్లు అర్జున్ వినిపించుకోలేదు. సినిమా పూర్తయిన తర్వాతే వెళ్తానని అల్లు అర్జున్ అన్నారు. అప్పుడు మా డీసీపీకి చెప్పాం. అప్పుడు, మేం మరోసారి లోపలికి వెళ్లాం. ఓ 10-15 నిమిషాలు టైం ఇచ్చాం. ఆ తర్వాత ఆయన్ను బయటకు తీసుకొచ్చాం. వాస్తవంగా జరిగింది ఇదే అని రమేష్ వెల్లడించారు. ఇక సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన పర్మిషన్ లెటర్‌పై కూడా పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. తాము థియేటర్ యాజమాన్యానికి ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని చెప్పారు. లెటర్ ఓ వైపు మాత్రమే వైరల్ చేస్తున్నారు. పర్మిషన్ లెటర్ వెనకాలే కుదరదని రాసినట్లు స్టేషన్ ఎస్ఎచ్‌వో రాజు నాయక్ వెల్లడించారు. తాను ఓరల్‌గా కూడా వారికి పర్మిషన్ లేదని చెప్పినట్లు తెలిపారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ సంధ్య థియేటర్ ఘటనలో ఇంకా ఏం కాలేదని, ఇక ముందు ఇంకా చాలా ఉందని చెప్పారు. కేసు కోర్టులో ఉన్నందున ఇంతకు మించి వివరాలు వెల్లడించలేమని అన్నారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం ఇప్పటి వరకు అల్లు అర్జున్ చెప్పినదంతా అబద్ధమని కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

## అంగీకార శృంగారం రేప్ కాదు

మొదటి పేజీ తరువాయి...

కీలక వ్యాఖ్యలు చేశారు. అత్యాచారం మహిళలపై జరిగే చాలా హేయమైన చర్య. కానీ కొందరు మహిళలు తమతో సంబంధం కలిగిన పురుషుడిని వేధించేందుకు చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటున్నారు. యువకుడు సమర్పించిన వాట్సప్ చాటింగ్‌లు, రికార్డింగ్స్ బట్టి చూస్తే ఇద్దరూ పరస్పరం అంగీకారంతోనే శారీరక బంధంలోకి ప్రవేశించినట్టు స్పష్టమవుతున్నది. స్త్రీలు చట్టాన్ని దుర్వినియోగం చేయడం వల్ల పురుషులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారో చెప్పేందుకు ఈ కేసు స్పష్టమైన ఉదాహరణ. ఇలాంటి కేసుల్లో ఫిర్యాదుదారుల ఉద్దేశాలను కూడా కోర్టులు పరిశీలించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తరఫు న్యాయవాది యువకుడిపై యువతి తీవ్రమైన ఆరోపణలు చేశారని, కేసును కొట్టివేయవద్దని కోరారు. స్పందించిన న్యాయమూర్తి ఆధారాల ప్రకారం చూస్తే ఇరువురు పెళ్లి చేసుకోవాలని అనుకున్నారు. కానీ కులాలు వేర్వేరు కావడంతో ఇరువురి కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. కుటుంబ సభ్యులు ఒప్పుకోకపోయినా పెళ్లి చేసుకోవడానికి సిద్ధమని యువకుడు తెలిపాడు. కానీ ఆమె మరో యువకుడితో పెళ్లికి అంగీకరించడంతో ప్రేమించిన యువకుడితో పెళ్లికి ఆసక్తి చూపలేదు అని న్యాయమూర్తి తెలిపారు. అందువల్ల యువకుడిపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ దురుద్దేశపూర్వకమైనదేనని, కాబట్టి కేసు చెల్లదని స్పష్టం చేశారు.

## సినీ ఇండస్ట్రీపై పగబట్టిన సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి...

స్పందించారా అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు. మీకో న్యాయం.. ఇతరులకో న్యాయమా అని నిలదీశారు.ఇప్పటికైనా రేవంత్ కక్ష సాధింపులు మానాలని బండిసంజయ్ హితవు పలికారు.అలాగే హీరో అల్లుఅర్జున్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫైర్ అయ్యారు. జరిగిన ఘటనపై అల్లుఅర్జున్ ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఘటన జరిగిన రోజే ప్రెస్‌మీట్ పెట్టి కుటుంబానికి అండగా నిలవాలన్నారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పోలీసుల నిర్లక్ష్యంతోనే సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట జరిగిందని బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆ ఘటనలో మహిళ మృతిచెందడం బాధాకరమన్నారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం, సినిమా పరిశ్రమ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ మీద కేసుపెట్టి.. ఇబ్బంది పెట్టారని, అసెంబ్లీలో సీఎం రేవంత్ ఘోరంగా మాట్లాడారని ఎర్రబెల్లి దయాకర్ వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో సినిమా పరిశ్రమ ప్రముఖులు మళ్లీ చెన్నైకి వెళ్లాలని చర్చించుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ సీనియర్ నేత దాస్యం వినయ్‌భాస్కర్ కాంగ్రెస్ సర్కార్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఫిల్మ్ ఇండస్ట్రీకి చేయూతనిస్తే.. కాంగ్రెస్ హయాంలో సినీ హీరోలను అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా చర్యలతో ఇప్పటికే రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు. మరోవైపు..ప్రజాపాలన అంటూనే ప్రతీకార చర్యలకు పాల్పడుతూ.. తెలంగాణను ఆర్థికంగా దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం కరెక్ట్ కాదని ఆయన విమర్శించారు.

## మోదీకి కువైట్ అత్యున్నత పురస్కారం

మొదటి పేజీ తరువాయి...

స్థాయికి తీసుకెళ్లాం అని మోదీ వెల్లడించారు. ఆ తర్వాత కువైట్ యువరాజు షేక్ సబా అల్-ఖలీద్ అల్-సబాతోనూ ప్రధాని మోదీ భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం సహా కీలకరంగాల్లో ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతంపై చర్చలు జరిపారు. భారత్‌కు చెందిన అగ్రశ్రేణి వ్యాపార భాగస్వాముల్లో కువైట్ ఒకటి కాగా, 2023-24 ఆర్థిక సంవత్సరాలో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 10.47 బిలియన్ డాలర్లకు చేరింది. అంతకుముందు ప్రధాని మోదీ కువైట్ రాజప్రసాదం వద్ద అధికారిక స్వాగతంతోపాటు గార్డ్ ఆఫ్ హానర్ అందు కున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం కువైట్ చేరుకున్న ప్రధాని మోదీ మొదటిరోజు ప్రవాస భారతీయులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. అనంతరం భారతీయ కార్మికుల శిబిరాన్ని సందర్శించి, వారితో కొంచెం సేపు ముచ్చటించారు. గత 43 ఏళ్లలో భారత ప్రధాని కువైట్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ప్రధాని మోదీకి లభించిన 20వ అంతర్జాతీయ పురస్కారం ఇది. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలకు, రాజకుటుంబ సభ్యులకు కువైట్ ఈ పురస్కారం అందజేస్తుంది. గతంలో అమెరికా మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జ్ బుష్ తదితరులు దీన్ని అందుకున్నారు.

## ఈసీని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

**బిజెపి ప్రభుత్వంపై మల్లికార్జున ఖర్గే ఫైర్**

**న్యూఢిల్లీ డిసెంబర్ 22 (నిఘా న్యూస్):**పోలింగ్ బూత్‌లో ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేలా పర్మిషన్ ఇచ్చే నిబంధనల్లో ఎన్నికల సంఘం మార్పులు చేసింది. ఇకపై పోలింగ్‌కు సంబంధించి వెబ్‌క్యాస్టింగ్ రికార్డులను, సీసీటీవీ ఫుటేజ్‌లను, అలాగే అభ్యర్థులకు సంబంధించి వీడియో రికార్డింగ్‌లు చేయకుండా నిషేధం విధించింది. అయితే ఈసీ తీసుకున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీ సమగ్రతను దెబ్బతీసేందుకు మోదీ ప్రభుత్వం పన్నిన కుట్రలో ఇదికూడా ఓ భాగమేనని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్‌ను నిర్వీర్యం చేసేందుకు ప్రధాని మోదీ ఇంతకుముందు ఎన్నికల కమిషనర్లను నియమించే సెలక్షన్ ప్యానెల్ నుంచి భరత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారు. మళ్లీ ఇప్పుడు వాళ్లు చేసే కుట్రలు బయటకు రాకుండా ఉండేందుకు మార్పులు చేస్తున్నారు. ఓటర్ల పేర్లను తొలగించడం, ఈవీఎంలలో పారదర్శక లేకపోవడం లాంటి అక్రమాల గురించి మేము ఈసీకి చాలాసార్లు ఫిర్యాదు చేశాం. కానీ వాళ్లు స్పందించలేదు. మళ్లీ ఇప్పుడు కేంద్రం చేసే కుట్రలు బయటపడనీయకుండా పోలింగ్‌కు సంబంధించి సీసీటీవీ ఫుటేజ్‌ను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులు చెక్ చేయకుండా బ్యాన్ చేసింది. ఇలాంటివి చూస్తుంటే ఎన్నికల సంఘం తన స్వతంత్రతను కోల్పోతుందని స్పష్టమవుతోందని ఖర్గే తెలిపారు. ఇదిలాఉండగా, ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ రూల్స్-1961లోని రూల్ 93(2) (ఏ)ను శుక్రవారం కేంద్ర న్యాయశాఖ సవరణ చేసింది. పోలింగ్ బూత్‌లో సీసీటీవీ కెమెరాల తనిఖీ వల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతోందని.. అందుకోసమే దీనిపై నిషేధం విధించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ఫుటేజ్‌ను వినియోగించుకుని కృత్రిమ మేధ ద్వారా ఫేక్ వీడియోలు తయారుచేస్తున్నారని చెప్పాయి.

## అల్లు అర్జున్ ఇంటిపై రాళ్లు విసిరిన ఓయూ జేఏసీ నాయకులు

మొదటి పేజీ తరువాయి...

చేశారు. ఈ క్రమంలో కొందరు నిరసనకారులు అల్లు అర్జున్ నివాసంపై రాళ్లు విసిరారు. ఆయన ఇంట్లోకి నినాదాలు చేసుకుంటూ దూసుకెళ్లేందుకు యత్నించారు. రాళ్లు తగిలి అల్ల

## సీఎంఆర్ఎఫ్ అందజేసిన ఎమ్మెల్యే

**మల్కాజిగిరి, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాని కై దరఖాస్తు చేసుకున్న ఆర్ కృష్ణకు 1.5 లక్షల ఎల్ఓసి పత్రాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, ఫరీద్, కరీమ్ సురేష్, బాలకృష్ణ, సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

**కాప్రా, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ కుషాయిగూడ చక్రిపురం కాలనీలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీ ప్రెసిడెంట్ రాఘవ రెడ్డి సెక్రెటరీ బుచ్చి రెడ్డి పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు దంత పరీక్షలు చెంచుకున్నారని ఈ సందర్భంగా కోల్గేట్ టూత్ పేస్టు పంచడం జరిగిందని డాక్టర్.ప్రియాంక తెలిపారు.

## ఫిబ్రవరిలో భక్త మార్కండేయ స్వామి ఉత్సవాలు

### బీరప్ప గడ్డ పద్మశాలి సంఘం సమావేశంలో తీర్మానం

**చిలుకా నగర్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** బీరప్పగడ్డ పద్మశాలి సంఘ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో భక్త మార్కండేయ స్వామి ఉత్సవాలు ఫిబ్రవరి నెలలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సామల కృష్ణ, తలకొక్కుల లక్ష్మీ నారాయణ, మహేశుని రవీందర్, కర్నాటి రాజు, చిట్యాల చంద్రం, యెన్నం రాజేందర్, మామిడాల మల్లేష్, కడవెరుగు రమేష్, సామల నాగరాజు, పేరం శివ కుమార్, సామల పరందాములు, తమ్మల శ్రీను, కడవెరుగు శేఖర్, మదినాల నవీన్ తోపాటు పద్మశాలి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీసుల ముమ్మర వాహన తనిఖీలు

**నారాయణపేట, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** నారాయణపేట కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఎస్ఐ రేవతి మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని లేని యెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని కోరారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ట్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుప రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ ఆంజనేయులు, పోలీసులు,తది తరులు పాల్గొన్నారు.

## షీ రోస్ ధీర వనితలు పుస్తకావిష్కరణ

**హైదరాబాద్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** షీరోస్ 'ధీర వనితలు-స్ఫూర్తి కాంతులు' పుస్తకం ఆవిష్కరణ సభ ఆదివారం హిమాయత్ నగర్ లోని ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ లో ఘనంగా జరిగింది. ప్రాజెక్టు ఏబీసీడీలో భాగంగా పదేళ్ల పాటు కృషి చేసి షీరోస్ పేరుతో భారత దేశంలో వివిధ రంగాలలో పని చేసిన మహిళలను పరిచయం చేస్తూ వెలువరించిన ఇంగ్లీష్ పుస్తకాన్ని 'షీరోస్' పేరుతో 256 మంది 'ధీర వనితలు-స్ఫూర్తి కాంతులు' పేరుతో తెలుగులోకి అనువదించి పిల్లలకు చేరువ చేయాలనే లక్ష్యంతో పుస్తకం తీసుకు వచ్చాం అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయితలు, డాక్టర్ జాస్తి శివరామకృష్ణ, అయ్యాల సోమయాజుల అహల, ఇంగ్లీష్ నుండీ తెలుగులోకి అనువాదకులు వంగపల్లి పద్మ, దుండ్రపెల్లి బాబు, పందిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నియంత పాలన వైపు బిజెపి అడుగులు

## అఖిల పక్షాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**మధిర, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తుందని అందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేశారన్నారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్,సిపిఎం డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాలరావు. ఆదివారం అఖిలపక్షాల ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్ పట్ల అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్? పేరును అనేకసార్లు సంబోధించాల్సిన అవసరం లేదని, దానికి బదులు దేవుడిని తలుచుకుంటే స్వర్గం ప్రాప్తి లభిస్తుందని అంబేద్కర్ ను కించపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా ను దేశం క్షమించదని అన్నారు. ఆర్ఎస్ఎస్ మతోన్మాదశక్తి దేశంలో బీజేపీని నడిపిస్తుందని, భారత రాజ్యాంగాన్ని ఏనాడు గౌరవించని ఆర్.ఎస్.ఎస్.,బీజేపీ ఇప్పుడు ఏకంగా రాజ్యాంగాన్ని మార్చాలనే ప్రయత్నం నియంత పాలనవైపు అడుగులేస్తుందన్నారు. హోం మంత్రి ఆమీత్ కు కేంద్ర మంత్రి వర్గంలో కొనసాగే నైతిక హక్కులేదన్నారు. అమిత్ షా మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఎం మండల కార్యదర్శి మంద సైదులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అద్దంకి రవి కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగా హనుమంతరావు, సిపిఎం నాయకురాలు పనింద్ర కుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిడమానూరి వంశీకృష్ణ,కాంగ్రెస్, సిపిఐ,సిపిఎం నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**హైదరాబాద్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం రాష్ట్ర కార్యాలయం అల్కాపురి క్రాస్ రోడ్స్, నాగోలు, హైదరాబాద్ నందు రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈక్రింది తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి కులస్థుల కోసం పద్మశాలి డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని జిల్లాలలో పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ సమావేశాలు, ప్రతిభా పురస్కార కార్యక్రమాలు నిర్వహించిన జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అలాగే జనవరి నెల మొదటి వారంలో అన్ని జిల్లాల్లోనూ క్యాలెండరు ఆవిష్కరించాలని కోరారు. అలాగే పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు తిరందాసు యాదగిరి, శిరందాసు యాదగిరేందర్, గంజి రాంమోహన్, కడవేరు లక్ష్మీపతి, చింతకింది సుజాత, వడ్లకొండ వెంకట్ రావు, నోముల చంద్రశేఖర్, గుండు శ్రీనివాసులు, తిరుమల విజయలక్ష్మి, వివిధ జిల్లాల

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాసబత్తిని రాజేశం, పున్న శ్రీనివాసులు, కొలిపాక సారయ్య, పరిగిపండ్ల కోటేశం, కెంచె సుభాష్ చంద్ర, బూర ఉమాశంకర్, బి.చిరంజీవి, చిందం శ్రీనివాస్, బోగ సురేందర్, కె.జగన్ మోహన్, అనంతుల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యుల ముఖాల్లో సంతోషంతోనే తృప్తి

## దుప్పట్లు పంచి పెడుతున్న సీనియర్ సిటిజన్ రామారావు

**మల్కాజిగిరి, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** చలిలో వణుకుతూ రోడ్డు పక్కన పడుకొని అవస్థలు పడుతున్న అభాగ్యులకు వెచ్చటి దుప్పటి అందితే వారికి సంతోషంగా ఉంటది. అంటువంటి వారికి సంతోషాలు అందిస్తూ అభినందనలు అందుకుంటున్నారు. మల్కాజిగిరి గీతానగర్ కు చెందిన విశ్రాంత ఉద్యోగి సీనియర్ సిటిజన్ రామారావు. తాను చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా చలికాలం చలిలో రోడ్ల పక్కన అవస్థలు పడుతూ పడుకున్న వారికి తన మిత్రులతో కలిసి వెళ్లి దుప్పట్లు

అందిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో రాత్రి వేళల్లో పర్యటిస్తూ ఫుట్ పాత్ ల వెంట, ఆసుపత్రుల ముందు, బస్ స్టాండ్ ల వద్ద చలిలో వణుకుతూ అవస్థలు పడుతూ పడుకున్న అభాగ్యులకు పెద్ద మొత్తంలో దుప్పట్లు అందించారు. రామారావు సీనియర్ సిటిజన్ అయి ఉండి కూడ రాత్రి వేళల్లో పర్యటిస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తు మార్గదర్శిగా నిలుస్తున్నారు. ప్రజల నుండి అభినందనలు అందుకుంటున్నారు. శనివారం రాత్రి నిమ్స్ ఆసుపత్రి ముందు చలిలో అవస్థలు పడుతున్న వారికి ఆయన దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సేవలు చేస్తున్న సందర్భంలో అభాగ్యుల ముఖంలో సంతోషం తనకు తృప్తినిస్తుందని అన్నారు.

# అజ్మీర్ దర్గా ఉరుసుకు వెళ్లే భక్తులకు ప్రత్యేక రైలు

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** నంద్యాల పార్లమెంటు లోని ముస్లింలకు రైల్వే శాఖ శుభవార్త అందించిందని, నంద్యాల జిల్లాలోని డోన్, కర్నూలు రైల్వే స్టేషన్ మీదుగా అజ్మీర్ ఉరుసు కోసం వెళ్ళే భక్తులకు కేంద్ర రైల్వే శాఖ స్పెషల్ రైలు సౌకర్యం కల్పించిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే ట్రెయిన్ నెంబర్ 07119/07120 తిరుపతి - మదార్ జంక్షన్ - తిరుపతి రైలు నంద్యాల జిల్లా లోని డోన్ జంక్షన్ రైల్వే స్టేషన్ నుండి 02-01-25(గురువారం) మధ్యానం 1:50 కు బయలుదేరి అజ్మీర్ కి 04-01-25

శనివారం రోజు ఉదయం 4 గంటలకు చేరుకుంటుందని, అజ్మీర్ లోని ఉరుసు తదనంతరం మళ్ళీ తిరుగుప్రయానం లో 09-01-25 (గురువారం) ఉదయం 4:30 గంటలకు అజ్మీర్ లో బయలు దేరి డోన్ జంక్షన్ కి 10-01-25(శుక్రవారం) మధ్యానం 2:35 గంటలకు చేరుకుంటుందని, ఈ రైలు కర్నూలు, కాచిగూడ, నాగపూర్, భోపాల్ మార్గంలో అజ్మీర్ కు వెళ్తుంద అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఇదే రైలు కర్నూలు మీదుగా వెళ్తుందని కాబట్టి నంద్యాల జిల్లా వాసులు కర్నూలు నుంచి కూడా ప్రయాణం చేయవచ్చుననీ, నంద్యాల జిల్లా ముస్లింలు, అజ్మీర్ ఉరుసుకు వెళ్లే భక్తులు ఈ ప్రత్యేక రైలును ఉపయోగించు కోవాలని ఆమె కోరారు.

# మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారం

## ముఖ్య అతిథిగా హాజరైన, మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

**వేములవాడ, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** వేములవాడలో జరిగిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లో మార్కెట్ కమిటీ చైర్మన్ గా రొండి రాజు, వైస్ చైర్మన్ గా కనికరపు రాకేష్ లతో పాటు డైరెక్టర్ల చే ప్రమాణ స్వీకారం చేయించిన విప్ అది శ్రీనివాస్. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్నారని బట్ట కాల్చి మిదవ్వేస్తున్నారన్నారు. ధరణి నీ బంగాళఖాతంలో వేశము, భూ భారతి వచ్చిందని జనవరి లో రైతు భరోసా కూడా ఇవ్వడం జరుగుతుందని రియల్ ఎస్టేట్, గుట్టల్లకి రైతు భరోసా ఉండదన్నారు. తెలంగాణ ఏర్పడిన రోజు మిగులు బడ్జెట్ ఉండే. కానీ తెలంగాణ రాష్ట్రంలో 6 నుండి 7 లక్షల కోట్లతో అప్పుల రాష్ట్రంగా మార్చారు. అని అప్పులు చేసిన వారు చేసింది ఏమీ లేదని అయినా మేము రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాం.జాప్యం ఎమైన కానీ ఉంటే దృష్టికి తీసుకరావాలని-రైతు బిడ్డలకు సేవ చేయడానికి మేము ఉన్నాం అన్నారు. ఉచిత విద్యుత్ 500 లకే గ్యాస్ సిలెండర్ అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తుందని పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రతి కార్యక్రమం చేస్తున్నామన్నారు. ముంపు గ్రామాల సమస్యలను అనాడు బిఆర్ఎస్ పార్టి పరిష్కారం చేయలేదని పేర్కొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి, ముంపు గ్రామాల సమస్యలు, కలికోట ప్రాజెక్టు పనులు చేస్తున్నామని వచ్చే నాలుగేళ్లు సేవ చేస్తాం.ఎవరైనా విమర్శలు చేస్తే ఊరు కోవద్దు, ప్రతి పక్షాలను తిప్పికొట్టిండని కార్యకర్తలకు సూచించారు. గ్రామ గ్రామన బిఆర్ఎస్, బీజేపీ విష ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాళ్లకల్ గ్రామ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ఆధ్వర్యంలో జరగబోవు అయ్యప్ప మహా పడిపూజకు ఆయనను ఆహ్వానిస్తూ పత్రికను అందజేసిన నేతలు.

-మనోహరాబాద్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):

## ఎస్సీ కాలనీలో నీటి సమస్యకు పరిష్కారం

**తూప్రాన్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలం గుండ్రెడ్డి పల్లిలోని ఎస్సీ కాలనీలో గత నెల రోజులుగా మంచి నీరు రాక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని గ్రామ పంచాయతీ అధికారులకి చెప్పిన పట్టించుకోకపోవడం తో బిఆర్ఎస్ తాజా మాజి సర్పంచ్ శ్రీలత ప్రోద్బలంతో రిపేరు చేయించడం జరిగింది. గ్రామంలో ఏసమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకు రావాల్సిందిగా తక్షణమే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా నాయకులు పట్లూరీ రాజిరెడ్డి తన స్వంత నిధులతో బోరు రిపేరు చేయడం, మురికి కాలువల శుభ్రతపై దృష్టి సారించి స్వచ్ఛ కార్యక్రమాలు చేపడుతూ గ్రామ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అధికారం లేకపోయినా గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటానంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేపల్లె ప్రశాంత్, యాదగిరి, ఉపాధ్యక్షులు స్వామి గౌడ్, యూత్ అధ్యక్షులు పవన్, నారాగౌడ్, స్వామి, తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**తూప్రాన్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ఫుట్ పాస్ పైన అనాధలుగా ఉన్న వృద్ధులకు మతి స్థిమితంలేని వారికి ఎస్.రీటా స్వచ్ఛంద సంస్థ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ముఖ్యంగా ఎస్.రీటా రామాయంపేట, నర్సింగి, పలు ప్రాంతాల్లో అనాధలుగా రోడ్ల పైన పడుకొని ఉన్న వారిని గుర్తించి చలికి కావలసిన దుప్పట్లను రగ్గులు ఇస్తూ వారికి బాసటగా నిలిచారు. ఇలాంటి స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను కరోనా సమయంలో అన్నాహారాలు లేని వారికి అన్నదాన పంపిణీ చేస్తూ స్కూల్ విద్యార్థులకు గిఫ్టులు పంపిణీ చేస్తూ పలువురు చేత ప్రశంసలు పొందారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

### ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**కాప్రా, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ పరిధి శాలివాహన వెల్ఫేర్ అసోసియేషన్, సాయి రామ్ నగర్. 2 బీ హెచ్ కె.కాలనీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి గిల్బట్ మచ్చ శ్రీకాంత్ గౌడ్, కాశీ, శాలివాహన కాలనీ ప్రెసిడెంట్ శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీలత, కోశాధికారి వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి వాలీ 2బిహెచ్ కె కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు నాయక్, ప్రధాన కార్యదర్శి షఫీ, రవీంద్ర, సఫి, సునీత నాయకులు బంక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయంలో పద్మశాలీల హెూమం

**అంబర్ పేట్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ పటేల్ నగర్ చౌరస్తా సెంట్రల్ పోలీస్ లైన్స్ లోని విజయ దుర్గమాత ఆలయంలో పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం హెూమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గట్టయ్య, ఉపాధ్యక్షుడు కిష్టయ్య,ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్,ట్రెజరర్ మల్లేష్,చీఫ్ అడ్వైజర్ విజయ్ కుమార్,ప్రభు, భక్తులు పాల్గొన్నారు.

# భూ భారతిపై గంపెడన్ని ఆశలు

- భూ భారతి చట్టం కోసం జిల్లా రైతుల ఎదురు చూపు
- ఈ చట్టం అమలుతో సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం
- జిల్లా స్థాయిలో నాలుగంచెల వ్యవస్థ ఏర్పాటు

**పెద్దపల్లి, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** జిల్లాలోని రైతులు కొత్త భూభారతి చట్టం అమలు కోసం ఎదురుచూస్తున్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న తమ భూసమస్యలు ఈచట్టం ద్వారా పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు. ధరణితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సాదాబైనామాలు క్రమబద్ధీకరిస్తారని ఎదురు చూస్తున్నారు. ధరణిని రద్దు చేయడంతోపాటు భూ భారతిని తీసుకు రావడంతో మండల, ఆర్డీవో స్థాయిలోనే ఎక్కువ సమస్యలు పరిష్కారం అవుతాయని అంచనాకు వస్తున్నారు. ఏళ్ల తరబడి ఎదురు చూసిన భూసమస్యలు పరిష్కారం కావడంతో పాటు భూములకు సంబంధించిన వివాదాలన్నీ తొలగుతాయని ఎదురు చూస్తున్నారు. ధరణితో కలెక్టర్ నుంచి సీసీఎల్ఎ వరకు తిరిగి నమస్యలు ఎదుర్కొన్న వారందరూ ఈచట్టంపై తమకు కలిసివస్తుందని బావిస్తున్నారు. జిల్లా లోని నాల్గంచెల వ్యవస్థతో సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉండటంతో కొత్త చట్టం కోసం అధికారులు ఎదురు చూస్తున్నారు. ధరణితో ఇబ్బందుల పాలైన రైతులు గత బీఆర్ఎస్ హయాంలో భూముల సమస్యలు పరిష్కరించేందుకు ధరణిని తీసుకొచ్చి గత కొన్నేళ్లు భూమికి సంబంధించిన క్రయవిక్రయాలన్నీ తహశీల్దార్ స్థాయిలోనే రిజిస్ట్రేషన్లు చేయించింది. వ్యవసాయ భూములన్నీ తహశీల్దార్ కా ర్యాలయాల్లో రిజిస్ట్రేషన్ కొనసాగిస్తుండగా ఆస్తులకు సంబందించిన రిజిస్ట్రేషన్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొనసాగిస్తున్నారు. ధరణి వచ్చిన తర్వాత పలు రకాల సమస్యలు ఉత్పన్న మయ్యాయి. జిల్లాలో ధరణి తీసుకువచ్చిన సమయంలో భూముల వివరాలను సక్రమంగా నమోదు చేయక పోవడంతో చాలామంది రైతు లు ఇబ్బందులు పడ్డారు. వాటిని సరిచేసుకునేందుకు ఏళ్ల తరబడి తిప్పలు పడుతున్నారు. ధరణిలో భూసంబంధించిన వివరాలు నమోదు సమయంలో తప్పులు దొర్లడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధరణిలో సక్రమంగా సరిచేసేందుకు ఆప్ష న్లు లేక దరఖాస్తు చేసుకున్న కలెక్టర్ స్థాయిలోనే చేయాల్సి రావడంతో ఎక్కువ మంది ఏళ్ల తరబడి తిరుగుతూనే ఉన్నారు. ధరణిలో నమోదు చేసే సమయంలో సర్వే నెంబరు, పట్టా భూమిలో పేర్ల నమోదు తప్పు దొర్లడం, ఆధార్ నెంబర్ వేయ కపోవడంతో సమస్యలు వచ్చాయి. ఇవేకాకుండా వ్యవసాయేతర భూములుగా చూపెట్టడం కొన్ని భూములను నిషేధిత జాబితాలో పొందుపర్చడంతో సరిచేయడానికి ఆప్షన్ లేక పోవడంతో జిల్లా కలెక్టరేట్ తోపాటు హైదరాబాద్ లోని సీసీఎల్ కార్యాలయాల వరకు తిరిగారు. కొంతమంది పనులు పూర్తిచేసుకోగా మరికొన్ని పనులు అలాగే ఉండిపోయాయి. చాలా మందిని పనులు పూర్తి కాలేదు. ఇప్పటికీ వేలాది దరఖాస్తులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి. పెండింగ్ లోనే వేలాది సమస్యలు జిల్లాలోని రైతులు కొత్త భూభారతి చట్టం అమలు కోసం ఎదురుచూస్తున్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న తమ భూసమస్యలు ఈచట్టం ద్వారా పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు. ధరణితో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న సాదా బైనామాలు క్రమబద్ధీకరిస్తారని ఎదురు చూస్తున్నారు. ధరణిని రద్దు చేయడంతో పాటు భూభారతిని తీసుకురావడంతో మండల, ఆర్డీవో స్థాయిలోనే ఎక్కువ సమస్యలు పరిష్కారం అవుతాయని అంచనాకు వస్తున్నారు. ఏళ్ల తరబడి ఎదురు చూసిన భూసమస్యలు పరిష్కారం కావడంతోపాటు భూములకు సంబంధించిన వివాదాలన్నీ తొలగుతాయని ఎదురు చూస్తున్నారు. ధరణితో కలెక్టర్ నుంచి సీసీఎల్ఎ వరకు తిరిగి నమస్యలు ఎదుర్కొన్న వారందరూ ఈచట్టంపై తమకు కలిసివస్తుందని బావిస్తున్నారు.జిల్లాలోని నాల్గంచేల వ్యవస్థతో సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉండటంతో కొత్త చట్టం కోసం అధికారులు ఎదురు

చూస్తున్నారు. భూ భారతిపైనే రైతుల ఆశలు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతిని తీసుకురావడంతో లకు పరిష్కారం దొరుగుతుందని రైతులు ఆశగా ఎదురు చూస్తున్న సాధా బైనామాలతో పాటు ఇతర సమస్యలు కూడా ఈ చట్టంతో పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూములకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడంతో పాటు శాశ్వత రికార్డులను తయారు చేసేందుకు చట్టంలో పొందుపర్చారు. సాదాబైనామాల పకడ్బందీగా ముటేషన్ భూమి హక్కుల కల్పన,భూ రికార్డుల సవ ల్యాండ్ రికార్డుల సవరణ చేయడంతో పాటు కొత్త చట్టం ద్వారా భూముల కేసులపై సత్వర నిర్ణయం తీసుకునే అవకాశం ఉండటంతో తమ భూములకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులు భావిస్తున్నారు. కొత్త భూభారతి చట్టం ప్రకారం తహశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్ రెవెన్యూ, కలెక్టర్ వద్ద నాలుగు స్టేజీల్లో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేలా ఏర్పాట్లు చేస్తుండటంతో శాశ్వత పరిష్కారం దొరుకుతుందని రైతులు అంచనా వేస్తున్నారు. భూములకు సంబంధించిన చిన్న సమస్యలన్నీ తహశీల్దార్ స్థాయిలోనే పరిష్కారం అయ్యే అవకాశం ఇచ్చారు. కొన్ని ముఖ్యమైన భూసంబంధిత అంశాలు ఆర్డీవో పరిధిలో పరిష్కారం అయ్యేలా చట్టంలో పొందుపర్చారు. వీరిద్దరి వద్ద పరిష్కారం కాని కొన్ని భూసమస్యలు అదనపు కలెక్టర్ రెవెన్యూ, మరికొన్ని సమస్యలను కలెక్టర్ స్థాయిలోనే పూర్తయ్యేలా చట్టంలో మార్పులు తెచ్చారు. ఈచట్టం అమలుకు వస్తే 90 శాతానికి పైగా భూ సమస్యలన్నీ జిల్లాస్థాయిలోనే పరిష్కారం కానున్నాయి.సాదాబైనామాల నుంచి ధరణిలో పేరు నమోదు వరకు తప్పులు జరిగిన అన్ని సమస్యలు తహశీల్దార్,ఆర్డీవో పరిధిలోనే ఎక్కువగా పరిష్కారం కానున్నాయి. కొత్తచట్టం అమలుకు మరికొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది. అప్పటివరకు ధరణి ద్వారా పాత సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్ ఏర్పాటుతో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

## ఆర్య సమాజ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**చిలుకా నగర్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఆర్య సమాజం 2025 హిందూ కాలమానాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజం ఉప్పల్ వ్యవస్థాపకులు ఆచార్య వేద సిందు, ప్రధాన కార్యదర్శి బోల్ల విజయ్ కుమార్ కోశాధికారి మహాజన్ గంగాధర్ పండిత్ విజయ్ కుమార్ సంపత్ రాహుల్ బాలాజీ, రాహుల్, బాలాజీ, రమేష్ ఆర్య సమాజ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆర్య సమాజ్ ఉప్పల్ శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు. ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ సమాజ సేవలో ఉన్న ఆచార్యవేద సింధు కృషిని అభినందించారు. కార్యక్రమంలో ఉప్పల్ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## టిప్పర్ లారీలతో రహదారి గుంతల మయం

**మేడ్చల్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని రైలాపూర్ గ్రామం లో ఉన్న కంకర మిషన్ల వల్ల రోడ్లు పాడవుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధిక లోడ్లతో టిప్పర్లు రోడ్డుపై వెళ్లడం వల్ల కంకర పడిపోయి ద్విచక్ర వాహనాల దారులు క్రిందపడి ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు.గత రెండు రోజులుగా ఐదారు మందికి గాయాలై ఆసుపత్రి పాలైనట్లు అక్కడి ప్రజలు తెలిపారు. అధికారులు, పోలీసులు, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కంపెనీలు, వాహనాలు రాయల్టీ కూడా చెల్లించడం లేదని తద్వారా ప్రభుత్వానికి అందే ఆదాయం రావడంలేదని వారు తెలియజేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకోని ప్రమాదాల బారిన పడకుండా సామాన్య ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ బిజెపి గ్రామ అధ్యక్షుడు పెంట రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## విహారిక కాలనీలో

### సి సి కెమెరా లు, సైన్ బోర్డుల ఏర్పాటు

### కాలనీ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

**మేడిపల్లి, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ లోని విహారిక కాలనీ సి సెక్టార్ కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని కాలనీలో జరిగిన అభివృద్ధి పనులగూర్చి చర్చించారు. అందులో భాగంగా మిగిలిన రోడ్ పనులను త్వరలో పూర్తి చేపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ లో సి సి కెమెరా లు, సైన్ బోర్డ్స్ ను ఏర్పాటు చేయిస్తానని కాలనీ అసోసియేషన్ కు హామీ ఇవ్వడం జరిగింది. కాలనీ అభివృద్ధి సహకరించిన కార్పొరేటర్ కు కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కార్యదర్శి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు, అడ్వైజర్లు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## భారతీయులకు అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

### అంబేద్కర్ ఆశయ సాధన సంఘం అధ్యక్షుడు నత్తి మైసయ్య

**బోడుప్పల్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 305వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, రాపోలు శ్రీరాములు, బండారి సాయి, ఏసు రాజు, కంచ సతీష్, వై.శ్రీనివాస్, సవరపు బయన్న, బందారం త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**అంబర్ పేట, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఆవుల రాములు గురుస్వామి, అఖిల్ కత్తి స్వామిల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. వాసుదేవన్ నంబుద్రి గురుస్వామి నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. శ్రీ భవాని మహాశాస్త్ర భజన సమాజ్ బృందం ఆధ్వర్యంలో ఆలపించిన అయ్యప్ప భజన గీతాలు అందరిని అలరించాయి. శ్రీను స్వామి ఆధ్వర్యంలో స్వాములకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ గంటస్వామి, చక్రధర్, తనిష్క్, గురుస్వాములు జెల్లీ యాదగిరి, చంద్రమౌళి,తవిటి వెంకటేష్ ముదిరాజ్, మురుగన్, మహేశ్వరి, బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వం పెరిగితేనే జీవితంలో ఎదుగుదల

### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**మధిర, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** మహిళలు అన్ని రంగాల్లో రాణించి సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ వై.అనిల్ కుమార్ నెహ్రూ అన్నారు. శనివారం శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ఈనెల 14,15,16 నుండి జరిగిన మహిళా స్కిల్ శక్తి ఉచిత బ్యూటీ శిక్షణ తరగతుల్లో పాల్గొని శిక్షణ పొందిన మహిళలకు వై.అనిల్ కుమార్ నెహ్రూ శిక్షణ సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇక్కడ శిక్షణ పొందిన ప్రతి మహిళ ఆర్థికంగా నిలబడాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. మహిళలు ఎప్పుడు ప్రశ్నించే తత్వం అలవర్చుకున్నప్పుడే సమాజంలో గౌరవాన్ని పొందుతారన్నారు. మహిళలు ఎవరికి వారుగా స్వతహాగా వ్యాపారాలు చేయగలిగినప్పుడే సమాజంలో మార్పు మొదలవుతుందన్నారు. స్కిల్ శక్తి ద్వారా మేము అందించిన శిక్షణ మీకు భవిష్యత్తులో మంచిగా ఉపయోగపడాలని శిక్షణ తీసుకున్న ప్రతి మహిళా ఈ రంగంలో ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి జూనియర్ కలశాల ప్రిన్సిపాల్ తాళ్లూరి రమేష్, బ్యూటిషన్ ఆర్టిస్ట్ ఉష,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రజక నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ ను కొనసాగించండి

### బీసీ కార్పొరేషన్ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన బీసీ సంఘం ప్రతి నిధులు

**చిలుకానగర్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** రజక, నాయీ బ్రాహ్మణులకు అమలు చేస్తున్న 250 యూనిట్ల ఉచిత్ విద్యుత్ పథకానికి సంబంధించి బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని గ్రేటర్ హైదరాబాద్ బిసి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంజిత్ సింగ్ తెలంగాణ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రజక సంఘం నాయకులు, సోషల్ వర్కర్ రవీందర్ సింగ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ మేరకు నూతి శ్రీకాంత్ ని కలిసి 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం కొనసాగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. 2021 లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని అమలు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ పథకానికి నిధులు మంజూరు చేయడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని రజక నాయి బ్రాహ్మణుల విద్యుత్ మీటర్లను కట్ చేస్తున్నారని తెలిపారు. ఈ పథకం అమలు కాకపోవడం పట్ల రజకులు నాయి బ్రాహ్మణులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మూడు సంవత్సరాల నుండి పెద్ద ఎత్తున బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని శ్రీకాంత్ దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన నూతి శ్రీకాంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఈ పథకం అమలయ్యేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అజయ్ సింగ్, సునీల్ సింగ్, అమిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అరవిల్లు టౌన్షిప్ నూతన కార్యవర్గం

**అమీన్ పూర్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ మండలం పటేల్ గూడా పరిధిలో గల అరవిల్లు టౌన్షిప్ కాలనీ సొసైటీ అధ్యక్షులుగా కోళ్ల రాజును, ఉపాధ్యక్షులుగా కళ్యాణ్,ప్రధాన కార్యదర్శిగా పని శ్రీనివాస్,ట్రెజర్ గా జంపాల రాకేష్ లను కాలనీ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ కలవడం జరిగింది ఈర్ల రాజు ముదిరాజ్ వారిని సన్మానించారు. ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ అరవిల్లు టౌన్షిప్ కాలనీ కొరకై అన్ని రకాల మా సహాయ సహకారాలు ఉంటాయని సొసైటీ సభ్యులకు తెలియజేస్తూ వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అరవింద్ మాజీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, శ్రీ హనుమాన్ టెంపుల్ అధ్యక్షులు నారాయణ,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్,బిజెపి యువమోర్చా అధ్యక్షులు ముత్యాల వెంకటేష్, నాయకులు రావి అఖిలేష్, విష్ణువర్ధన్ రెడ్డి, భరత రాజేష్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు పట్టణానికి చెందిన ఠాకూర్ నరేందర్ సింగ్ ప్రమాదంలో ఎడమ కాలు కోల్పోయాడు. ఈ నేపథ్యంలో కృత్రిమ కాలు కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. కృత్రిమ కాలు కోసం మంజూరైన లక్షా 25 వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఆదివారం ఎంఎల్ఏ జిఎంఆర్, నరేందర్ సింగ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు.

## గణేష్ నగర్ చర్చిలో చీరల పంపిణీ

**ఉప్పల్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ శ్రీనివాస హైట్స్ గణేష్ నగర్ చర్చ్ లో బిఆర్ఎస్ నేత పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్, మేకల హనుమంత్ రెడ్డి, గోనె అర్జున్ రెడ్డి, కోంద్రు హనుమంతు, రాజు వర్ధన్, అన్న వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు అనిత రెడ్డి, పద్మ, మించ కృష్ణ, కాయ హనుమంతు, సంతోష్, కర్రి శివ, నవీన్ గౌడ్, మంగ జనార్ధన్, బట్కిరి సంజీవ, జనార్ధన్ మోహన్ గౌడ్, హరికృష్ణ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చెట్లు పెరిగి కనిపించని రిజిస్ట్రేషన్ కార్యాలయం

**మల్కాజిగిరి, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయం కనిపించడం లేదని కార్యాలయం పనులమీద వచ్చే వారు వాపోతున్నారు. ఇక్కడ బిల్డింగ్ చుట్టు చెట్లు పెరిగి కనీసం బోర్డు కూడ కనిపించని పరిస్థితి ఉంది. పనులపై వచ్చి పోయే వారు రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏది అని ఆడగ వలసి వస్తున్నదని అంటున్నారు. దీనిపై అనేక సార్లు సిబ్బందికి చెప్పినా పట్టించుకునే వారు కనిపించరని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు, సిబ్బంది స్పందించి చర్యలు తీసుకోవాలని చెట్ల కొమ్మలు తొలగించి కార్యాలయం కనిపించే విధంగా చూడాలని కోరుతున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**కంటోన్మెంట్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద 15 మంది లబ్ది దారులకు ఎమ్మెల్యే గణేష్ తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎల్ఓసి పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. పేదవాళ్లందరికి ఆరోగ్యం, చికిత్స అందుబాటులో ఉండేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రవేట్ ఆసుపత్రులలో ఖరీదైన వైద్యం చేయించుకునే స్తోమత లేని పేదవానికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద ప్రభుత్వం వారికి ఆర్థిక సాయం చేస్తుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కులు అందుకున్న లబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల ఎన్నిక

**లోకేశ్వరం, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయినా గడ్చందా గ్రామంలోని పోలింగ్ బూత్ నంబర్ 192 ఆండ్ 193ల సమావేశం ఏర్పరిచి పోలింగ్ బూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పోలింగ్ బూత్ నెం 192 వ అధ్యక్షుడిగా సిబిడి శ్రీనివాస్ కార్యదర్శిగా అంబకంటి రాకేష్, పోలింగ్ బూత్ నెం 193 వ అధ్యక్షుడిగా ఓడ్నం రాజు, కార్యదర్శిగా అల్లం నరేష్,ను నియమించారు. అలాగే బామ్ని కె.గ్రామం కార్యకర్తల సమావేశం ఏర్పరిచి పోలింగ్ బూత్ అధ్యక్షుడుగా నూతి కాడి రమణ,కార్యదర్శిగా చట్టే సుమన్ ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం పోలింగ్ బూత్ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ పటిష్టత కోసం పనిచేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ప్రణాళికలు చేపట్టి నరేంద్ర మోడీ, నాయకత్వాన్ని కేంద్ర ప్రభుత్వ పథకాల ఇంటింటికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అభివృద్ధి కార్యక్రమాలను అందరికీ చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రియాశీల సభ్యత్వ ఇన్చార్జి జిల్లా కార్యదర్శి నల్ల రమేష్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, మండల ఓబీసీ మోర్చా కార్యదర్శి మురళి, స్థానిక మాజీ ఎంపీటీసీ జీవన్, ప్రదీప్ రావు, మండల ఉపాధ్యక్షుడు సీనియర్ కార్యకర్త

దేవేందర్ కిసాన్, మోర్చా నాయకులు సాయన్న, ఓనేష్,నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం బీరంగూడెం మల్లికార్జున స్వామి దేవాలయంలో సనాతన హిందూ ధర్మ జాగృతి సేవా సంస్థ సద్గురు మహాదేవ స్వామీజీ నిర్వహించిన సనాతన హిందూ ధర్మ జాగృతి మహాసభ. కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి.అంజి రెడ్డి బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి వివిధ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

*-రంగూడ, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):*

## రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ కు ఘన స్వాగతం

**జగ్గంపేట, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన పెమ్మన బోయిన వరప్రసాద్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసి ఢిల్లీ నుండి తన స్వగ్రామం కాకినాడ చేరుకున్న తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు సతీష్ కి, మల్లేపల్లి బ్రిడ్జి దగ్గర ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసిన సానా సతీష్, పెమ్మన బోయిన వరప్రసాద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్, రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసి స్వగ్రామానికి విచ్చేస్తున్న తరుణంలో వారికి ఘన స్వాగతం పలికారు. ఆయన ఎంపీ నిధులతో కాకినాడ జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసరాలు అందజేసిన సమిష్టి ఫౌండేషన్

**చౌటుప్పల్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** జై కేసారం గ్రామం ఆదిత్య మెడికల్ హాల్ ఆధ్వర్యంలో సమిష్టి సేవా ఫౌండేషన్ వారి సహకారంతో పొద్దుటూరు గ్రామం వలిగొండ మండలం కీర్తిశేషులు బత్తుల గణేష్ వైఫ్ ఆఫ్ స్వప్న వారి ఇంట్లో ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోవడం వలన సమిష్టి సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జై కేసారం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు మైలారం రాజు పొట్ట రాఘవేంద్ర, బత్తుల మహేష్, రాఘవేంద్ర, బోళ్ల శేఖర్,అశోక్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఅంబర్ పేటలో అక్రమ నిర్మాణాల సీజ్

**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద అంబర్ పేట, కుంట్లూరు గౌరెల్లిలో అక్రమ షెడ్ లు, నిర్మాణాలను సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు పెద్దఅంబర్ పేట్ లో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా గోదాములు, షెడ్ లు, నిర్మాణాలు చేపడితె చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపిఓ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కపిల్ గురు స్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ

**వరంగల్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల రంగసాయిపేట ఆదర్శ కాలనీలో ఆదివారం మిట్టపల్లి కపిల్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజ వెళిదే ప్రదీప్ శాస్త్రి నేతృత్వంలో వేదమంత్రాలతో అభిషేకాలు పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో భజనలు చేశారు. స్వాములు బిక్షను స్వీకరించి కపిలి స్వామిని ఆశీర్వదించారు. ఈ ముఖ్య అతిథిగా వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హాజరైనారు.

## దేశ ప్రజలు రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి

### ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**పెబ్బేరు, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** దేశ ప్రజలు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యంని కాపాడడం కోసం రక్షణ కవచంలా ఏర్పడి దేశాన్ని రక్షిచాలి అని పార్లమెంట్ ఎంపీ మల్లురవి అన్నారు. వనపర్తిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మల్లురవి మాట్లాడుతూ పార్లమెంటులో సమావేశంలో పార్లమెంటు సభ్యుల ఎదురుగా రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ ను అవమానం చేసి మాట్లాడిన బిజెపి కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పి ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారత ప్రజలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రక్షించాలి. భారత పౌరులకు హక్కులు, స్వచ్ఛలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించారు. వాటిని హరించకుండా భారత దేశ పౌరులు గట్టిగా సమాధానం చెప్పాలని అని అన్నారు. రాజ్యాంగానికి పట్టాదారులు ప్రజలు. రాజకీయ నాయకులు కౌలు దారులు లాంటివారు కొద్దీ రాజులు ఉండిపోయేవారు మాత్రమే అన్ని అన్నారు. ప్రజాస్వామ్యం మీద దాడి చేసిన బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి అని అన్నారు. ఈ

సమావేశంలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, నియోజవర్గ సమన్వయకర్త లకాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బోరంపేటలోని సింహపురి కాలనీ మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది బేకర్స్ హెవెన్ గ్రాండ్ ను ఆదివారం ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని అందించాలని వారి వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, స్థానిక నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.**

**-కుత్బుల్లాపూర్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):**

## భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య

**లోకేశ్వరం, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** మండలంలోని గోడిసర గ్రామానికి చెందిన లక్ష్మణ్ తన భార్య కాపురానికి రావడంలేదని మనస్తానికి గురైన భర్త ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు లోకేశ్వరం మండలంలోని గోడిసెర గ్రామానికి చెందిన లక్ష్మణ్ (30) భార్య ప్రమీల, గొడవ పడుతుండటంతో ఆమె బాసర మండలం మైలాపూర్ లో ఉన్న తన పుట్టింటికి వెళ్లిపోవడంతో తన భార్య సంసారానికి రాదు అని లక్ష్మణ్ తల్లిదండ్రులు పొలానికి వెళ్లి తిరిగి వచ్చి

వంట చేసుకుని లక్ష్మన్ ను భోజనానికి పిలవడానికి తన చెల్లెలు బండారి లక్ష్మి వెళ్లి తలుపులు నెట్టగానే ఇంటిలోపల నుండి గడియ వేసి ఉండడంతో తన అన్నను పిలువగా తలుపు తీయక పోయేసరికి కిటికీలో నుంచి చూడగా ఇనుప దూలానికి ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని తన అన్న భార్య ప్రమీల సంసారానికి రావడం లేదని మనస్తాపానికి గురై ఇంట్లోని ఇనుప దూలానికి ఉరివేసుకొని చనిపోయాడని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.అశోక్ తెలిపారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

## ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కుండ భానుచందర్

**గుండ్ల పోచంపల్లి, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కుండ భానుచందర్ ను నియమిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్,మేడ్చల్ మున్సిపల్ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కుండ భానుచందర్ కు నియామక పత్రాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కమిటీ ఎప్పుడు కష్టపడే వారిని గుర్తించి,అలాగే గతంలో చేసిన పనులను పరిశీలిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తుందని ఆయన అన్నారు.కుండ భానుచందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రియతమ్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుల సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ

నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని కుండ భానుచందర్ తెలిపారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ లోని 9 గ్రామాల ప్రజలందరినీ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కుండ భానుచందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ ఎ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్, కుండ ప్రవీణ్ కుమార్, కొమ్ము రాజు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

**ఉప్పల్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ శిల్పారామం వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం విజయ దత్త నటరాజ ఆర్ట్స్ అకాడమీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో, తక్కువేమి మనకు, కృష్ణం కలయసఖి, కట్టెదుర వైకుంఠం, గరుడ గమన, ముద్దుగారే యశోద, ఇదిగో భద్రాద్రి, వినాయక కౌతం మధురాపురి అంశాలను అవంతిక, రియా, హంసిని, పంట, రవళిక, శివానుజా, ప్రజ్వల, లక్ష్మి ప్రియా, అర్షిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

**మండల పరిధిలోని లష్కర్ గూడ గ్రామంలో నితిన్ స్వామి ఆహ్వానం మేరకు పడి పూజలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి సాములు మాజీ జెడ్పిటిసి బింగి దాస్ గౌడ్ స్వామి నాగేష్ గౌడ్ ,స్వామి మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, సన్నిధానం స్వాములు పాల్గొన్నారు.**

*-అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):*

# దారి దోపిడి నిందితుల అరెస్టు

### కేసును ఛేదించిన పోలీసులకు రివార్డులు అందజేసిన ఐజి సత్యనారాయణ

**పెబ్బేరు, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వనపర్తి జిల్లా పెబ్బేర్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న కారుపై దాడి చేసి దోపిడి చేసిన దొంగలను వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీసులు రెండు రోజుల్లో చేదించి శభాష్ అనిపించుకున్నారు. ఈ కేసులో ఆరుగురు నిందితులు ఉండగా నలుగురిని అరెస్టు చేశారు ఇద్దరు నిందితులు పరారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఇట్టి వివరాలను మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మీడియా సమావేశంలో వెల్లడించారు.బంగారం మూడు సెల్ ఫోన్లు రెండు బైకులు స్వాధీనం పర్చుకున్నారు. నిందితులు మహారాష్ట్ర చెందిన వారిగా గుర్తించారు. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కూజన్ కొత్తూరు గ్రామానికి చెందిన మూడు కుటుంబాలకు చెందిన ఎనిమిది మంది తిరుపతి అరుణాచలం తదితర తీర్థయాత్రలకు వెళ్లి తిరిగి వస్తూ పెబ్బేరు సమీపంలోని జాతీయ రహదారి మోడల్ స్కూల్ సమీపంలోని ట్రక్ పార్క్ వద్ద విశ్రాంతి కోసం ఈనెల 18న తెల్లవారుజామున వాహనాన్ని ఆపారు. అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు కారుపై కత్తులు రాళ్లతో దాడి చేసి వాహనంలో ఉన్న మహిళల మేడలో ఉన్న బంగారం చోరి చేశారు. అందులో ఉన్న మగవారిపై రాళ్ళదాడి చేశారు. ఇట్టి సంఘటనపై బాధితులు పోలీసులకు సమాచారం అందించగా వెంటనే వనపర్తి జిల్లా ఎస్పీ,డిఎస్పి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం అట్టి సంఘటన

పర్యవేక్షించి బాధితులను పరామర్శించి కేసును చేదించడానికి వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నేరస్తులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి టెక్నికల్, క్లూస్ టీం లతో టెక్నాలజీ ఆధారంగా అట్టి కేసును సవాల్ గా తీసుకొని రెండు రోజుల్లో ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దొంగలను పట్టుకున్నారు. ఇది కేసు వివరాలు మొత్తం ఆరుగురు నేరస్తులు కలిసి ముందే వేసుకున్న పథకం ప్రకారం బద్రి గజనాన్ పింపలే, సయ్యద్ ఫిరోజ్ మెహతాబ్ ఇద్దరు చెరుకు ట్రాక్టర్లను తీసుకువచ్చి జాతీయ రహదారి శివారులో గల పార్కింగ్ స్థలంలో పెట్టుకొని మిగిలిన నలుగురు రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చి పక్కనే గల పొలాల్లో వేచి ఉండి సరైన అవకాశం కోసం ఎదురు చూశారు. ముందు రెండు కార్లు రాగా అందులో మగవాళ్ళు ఉండి వాళ్ల నిద్రించక పోవడంతో అవకాశం దొరకలేదు. తర్వాత ఒక కారులో ఆడవాళ్ళు ఉండి అందరూ పడుకోవడంతో మొదట పైన ఉన్న లగేజ్ బ్యాగులను కిందకు తీసి పక్కన ఉన్న పొలాలలో వాటిని చెక్ చేయగా అందులో ఏమి దొరకక పోవడంతో అందరూ కలిసి కారులో ఉన్న ఆడవాళ్ళ దగ్గర ఉన్న బంగారాన్ని దోపిడి చేయాలని అనుకోని అందరూ ఒకేసారి కారుపై అన్ని వైపుల నుండి రాళ్లతో కట్టెలతో దాడి చేసి కారు అద్దాలను పగలగొట్టి వారిని కొట్టి భయభ్రాంతులకు గురిచేశారు. ఆడవారి దగ్గర మెడలో ఉన్న బంగారు గొలుసులను లాక్కోవడం జరిగింది. డ్రైవర్ మెడలో ఉన్న బంగారు గొలుసును కారు తాళాన్ని లాక్కొని పారిపోతుండగా అతని తాళాల కోసం వెంటపడగా అతనిని అందరూ కలిసి కట్టెలతో రాళ్లతో కొట్టి పారిపోవడం జరిగిందని తెలిపారు. ఇట్టి కేసులో ఆరుగురు నిందితుల్లో నలుగురిని పట్టుకున్నట్టు తెలిపారు ఇద్దరూ పరారిలో ఉన్నారని ఐజి తెలిపారు. వారిని కూడా పట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వారు తెలిపారు. ఈ కేసు చేదించడంలో ప్రతిభ కనబరిచిన పెబ్బేరు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి కానిస్టేబుల్ నరసింహ భాస్కర్ నవీన్ గౌస్ పోలీస్ సిబ్బందిని నగదు రివార్డుతో ఐజి సత్యనారాయణ అభినందించారు. ఈ సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు కొత్తగూడా సిఐ రాంబాబు వనపర్తి సిఐ కృష్ణ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్ పెబ్బేర్ ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి శ్రీరంగాపూర్ ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డపాడులో కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి వర్ధంతి

**శ్రీకాకుళం, డిసెంబరు 22 (నిఘా న్యూస్):** ప్రజా కళా మండలి వారిచే కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి 55వ వర్ధంతి సందర్భంగా ఆదివారం బొడ్డపాడు గ్రామంలో వేదికగా బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా అమరవీరుల స్మారక భవన ప్రాంగణంలో అమరుడు కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి సహచరిణి సురేఖ పాణిగ్రాహి చేత కార్మిక వర్గ పతాకావిష్కరణ జరిగినది.ఆ సందర్భంగా ప్రజా కళామండలి నాయకుడు నీలకంఠం విప్లవ గీతాలను ఆలపించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా ఏబిఎంఎస్ రాష్ట్ర బాధ్యులైన కామ్రేడ్ పద్మకుమారి ప్రసంగించారు. ఆ తరువాత కార్యక్రమంలో భాగంగా ప్రముఖ మూఢనమ్మకాల నిర్మూలన,కుల నిర్మూలన నాయకులు బైరి నరేష్ నేటి సమాజంలో మూఢనమ్మకాల దుష్ఫలితాల గురించి అనేక విషయాలను ప్రస్తావించారు. చివరగా జన విజ్ఞాన వేదిక వాళ్ళు మ్యాజిక్ షో ని నిర్వహించారు. ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో చివరగా ప్రజా కళా మండలి వారిచే నృత్య ప్రదర్శన మరియు విప్లవ గీతాలు ఆలపించడం జరిగింది.విరామ సమయంలో భోజన కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల హార్దిక సహాయ సహకారాలతో కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి 55వ స్మారక సభ కార్యక్రమం ముగిసినది. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు వందలాదిగా పాల్గొన్నారు. ప్రజలందరకు ధన్యవాదాలు అర్పిస్తూ కాంగ్రెస్

నీలకంఠం ముగింపు మాటలతో కార్యక్రమం విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమరవీరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి కామ్రేడ్ పద్మ కుమారి మాట్లాడుతూ నేడు దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు రహిత దేశాన్ని నిర్మిస్తామని బాహాటంగా చెబుతున్నాయి. మాయవోయిస్టు ఏరివేత పేరుతో అటవీ ప్రాంతాలలో సాయుధ దళాల వికృతంగా గిరిజన మహిళలపై జరుపుతున్న అత్యాచారాలను గురించి మాట్లాడటం జరిగినది. నేడు దేశంలో కార్పొరేట్ కంపెనీలకు ఆడవే నేను అప్పగించడం కోసం గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసి గ్రామాలను ఖాళీ చేయిస్తున్నారని, దానిని విరమించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోహార్ద ప్రతినిధులుగా డీటిఎఫ్ నాయకులు కే. ధర్మారావు మాస్టారు, ఏపిసిఎల్సి నాయకుడు పత్రి దానేష్, కే.ఎన్.పి.ఎస్.బెలమర ప్రభాకర్, పీడిఎం సాలిన వీరస్వామి,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామర తామాడ సన్యాసిరావు, ఉత్తరాంధ్ర మహిళా సంఘం అధ్యక్షులు నాగమణి, పీకేఎస్ జిల్లా కార్యదర్శి దుర్యోధన, అఖిల భారత కిసాన్ మహా సభ జిల్లా నాయకులు మద్దిల రామారావు,దుష్యంత్, అప్పయ్య, అప్పారావు లు అలాగే జన సంస్కృతి మండలి సభ్యులు గేదెల జగదీశ్వరరావు, నెయ్యిల యుగంధర్, బొడ్డపాడు యువజన సంఘ సభ్యులు మద్దిల కైలాస్, పోతనపల్లి మురళి, గేదెల దీపు, పోతనపల్లి షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

---

టైక్వాండో కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించిన అంబర్ పేటకు చెందిన మాస్టర్ దూసరి శ్రేయస్ గౌడ్.

*-అంబర్ పేట, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):*

అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మహా పడిపూజ మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు నూగురి మహేశ్ గురు స్వామి కపిల్ స్వామి కూరగాయల శ్రీశైలంస్వామి పిల్లి శ్రీను స్వామి దూలం సంపత్ స్వామి గంగాభవాని సన్నిధానం సభ్యులు పాల్గొన్నారు.

*-వేములవాడ, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):*

## వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్

### వివాహ వేడుకలో మాజీ మంత్రి జోగు రామన్న, లోలం శ్యాంసుందర్, డాక్టర్ కిరణ్ కుమార్

**లోకేశ్వరం, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి,తనయుడు సాయినాథ్, హరికల వివాహం హైదరాబాద్ శామీర్ పెట్ లోని సప్తా కన్వెన్షన్ లో జరిగిన వివాహ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో మాజీ మంత్రులు ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, జోగు రామన్న శ్రీనివాస్ గౌడ్.మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్, డాక్టర్ కిరణ్ కొమరేవార్,తో పాటు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నేతలు పాల్గొన్నారు.

## మల్లన్న సేవలో ఎమ్మెల్యే అడ్లూరి

**జగిత్యాల, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** గొల్లపెల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి వారి జాతర సందర్భంగా స్వామి వారిని ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనంతరం దేవాలయంలో తులాభారంలో పాల్గొని నిలువెత్తు బంగారాన్ని సమర్పించి, ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం

**జగిత్యాల, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** జగిత్యాల జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల అందరిని విద్యా శాఖ లో విలీనం చేసి రెగ్యులర్ చెయ్యాలని స్థానిక ఆర్డిఓ ఆఫీస్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగుల నిరవదిక సమ్మె కి మానవ హక్కుల జాతీయ అధ్యక్షులు ఏ.శ్రీనివాసరావు,ఆర్ యు పి పి ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా సంఘీభావం తెలిపారు.

## ఘనంగా పివి రావు 19వ వర్ధంతి

**వలిగొండ, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో పివి.రావు 18 వ వర్ధంతిని పురస్కరించుకొని మాల మహానాడు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల యాదగిరి ఆధ్వర్యంలో మాలలు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బి ఆర్ఎస్ మండల కార్యదర్శి మమిండ్ల రత్నయ్య మాల మాట్లాడుతూ పివి రావు తన కుటుంబ శ్రేయస్సు కన్నా కులమే ముఖ్యమని వర్గీకరణకు వ్యతిరేకంగా తన ఉన్నత ఉద్యోగాన్ని వదులుకొని ఎస్సీ వర్గీకరణను అడ్డుకొని దళితులను ఐక్యంగా ఉంచిన ధీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాపోలు పవన్ కుమార్, కట్ట దానయ్య నారామల్ల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు వనపర్తి రోడ్డు పనులకు శంకుస్థాపన

**పెబ్బేరు, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా ఆదివారం కరెంట్ పోల్ షిఫ్టింగ్ ఇరువైపులా డ్రెయిన్ నిర్మాణ పనులకు నూతనంగా నిర్మించబోయే ప్రధాన రహదారికి రోడ్డుకు ఇరువైపుల దానికి అగు వ్యయం టఫ్ఐడీసీ నిధులతో రూ 2.80 కోట్లతో సైడ్ డ్రైనేజీ,రూ 22 లక్షలతో కరెంటు పోల్స్ షిఫ్టింగ్ పనులకు వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి పోలీస్ స్టేషన్ కాంపౌండ్ దగ్గరలో అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. త్వరలోనే రోడ్డు నిర్మాణానికి అవసరమగు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి పనులకు ప్రదానంగా సంబదం ఉన్న మిషన్ భగీరథ, పంచాయితీ రాజ్ అధికారులతో వారి పనులు పూర్తి చేసుకోమని మాట్లాడామని వారు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం కృషి చెసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు మంద అక్కమ్మ,ఎల్లస్వామి,అశ్విని, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్,శివ సాయి, యుగంధర్ రెడ్డి,సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

రాజేష్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,వెంకట రమణ,కావలి చిన్నోడు, గొడుగు పెద్ద ఎల్లస్వామి,మడ్డి ఎల్లస్వామి, దాది రాముడు,దారపోగు వెంకటేష్, బెరికీ లక్ష్మణ్, పిట్ట రాముడు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మకు కిసాన్ సేవా రత్న అవార్డు

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ విజ్ఞాన ప్రతిష్ఠన్ జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులో వలిగొండ మండల మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ కిరాష్ట్ర సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య చేతుల మీదుగా ఆదివారం కిసాన్ సేవరత్న అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నరసింహులు.రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు కోదండరాం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాజేందర్ రెడ్డి,పానుమట్టి పావని,జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల వెంకటేశంగౌడ్, వాకిటి రాంరెడ్డి. వేణు రెడ్డి,భవాని రెడ్డి, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. అన్ని శాఖల అధికారులతో పాటు జిల్లాల నుండి రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో రైతులు రైతు కుటుంబ సభ్యులుపాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గాంధీ వేషధారణలో చిన్నారులు అలరించారు. సేంద్రియము స్టాల్స్ ఏర్పాటు చేసినారు. సదస్సులో పాల్గొన్న రైతులకు గాంధీ గ్లోబల్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.

# ఆలయ నిర్మాణానికి 77,777 వేల విరాళం

### జానంపేట హనుమాన్, శివాలయం దేవాలయాల నిర్మాణానికి సహక రించాలి

**షాద్ నగర్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఆధ్యాత్మికత అంటే ఏదైనా ప్రత్యేక సాధన కాదనీ ఇది ఒక నిర్దిష్ట మార్గం అనీ అక్కడికి చేరుకోవడానికి, చేయవలసినవి చాలా ఉన్నాయని అందులో ఆధ్యాత్మిక చింతన ఒకటని షాద్ నగర్ పట్టణ యువ నాయకులు శీలం శ్రీను, శీలం శ్రీకాంత్ బ్రదర్స్ వారి భక్తిని చాటుకున్నారు. జానంపేట గ్రామం, గుండుకేరిలో హనుమాన్ శివాలయం నిర్మిస్తున్న దేవాలయాల పునర్నిర్మాణానికి శీలం శ్రీను, శీలం శ్రీకాంత్ బ్రదర్స్ 77,777/- రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీకి పెద్దలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. శరీరం, మనస్సు, భావోద్వేగాలు, శక్తులను ఒక నిర్దిష్ట స్థాయి పరిపక్వతకు పెంపొందించుకుంటే, మీలో ఇంకేదో వికసిస్తుంది - అదే ఆధ్యాత్మికత అని అన్నారు. మీ హేతువు అపరిపక్వంగా ఉన్నప్పుడు, అది ప్రతిదానిని అనుమానిస్తుందని, మీ హేతుబద్ధత పరిపక్వం చెందినప్పుడు, అది ప్రతిదీ పూర్తిగా భిన్నమైన కాంతిలో చూస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో

స్థానిక కమిటీ నాయకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శీలం యాదయ్య, గుండు అశోక్, శీలం నర్సిములు, గుండు శివరాములు, కుర్వ మల్లేష్, సాకలి శేఖర్, సాకలి నర్సింహా, గుండు కుమార్, గుండు నవీన్, చెంద్రయ్య, మహేందర్, సాయి కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం

### తోటకూర వజ్రేష్ యాదవ్

**ఘట్ కేసర్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని, దీంతో పేదవారికి మెరుగైన వైద్యం అందుతుందని, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు ఆయన నివాసంలో, మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధితో పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని, హర్షం వ్యక్తం చేశారు. నాగారం మున్సిపాలిటీ కి చెందిన నరహరి కి 57,500, లాల్ గాడి మలక్పేట్ గ్రామానికి చెందిన గుండా బాలేష్ 60 వేలు గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కి చెందిన సహదేవ్ ఆరు వేలు పుణ్యవతి 3,500, మూడు చింతలపల్లి జగన్ కూడా చెందిన జగదీశ్వర్ 39 వేలు బోడుప్పల్ కార్పోరేషన్ చెంగిచెర్ల గ్రామానికి చెందిన మేకల వెంకటేష్ కు 60 వేల , హనుమాన్ నగర్ కు చెందిన గాంధీకి 50 వేల చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నరసింహులు యాదవ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు

పొన్నం తరుణ్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, మేడ్చల్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి చొరవతో నరేందర్‌రెడ్డికి సీఎంఆర్ఎఫ్ కింద రూ.3.75 లక్షలు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో రావుల శ్రీనివాస్ గౌడ్ గడ్డం యాదగిరి బజారు వేణు గరిక సుధాకర్ అశోక్ గౌడ్, ధర్మ నాయక్ కిరణ్, కేవీ తదితరులు పాల్గొన్నారు.

*-ఉప్పల్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):*

గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఆదివారం 23 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.

*-అంబర్ పేట, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):*

## డంపింగ్ యార్డ్ చెత్త పొగతో ప్రాణాలకు ముప్పు

**తూప్రాన్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధి పదో వార్డు వెంకటాపూర్ శివారులో గల డంపింగ్ యార్డ్ లో చెత్తను ప్రతిరోజు తగల బెట్టడంతో దట్టమైన పొగతో పదవ వార్డు పరిసర ప్రాంతం పరిధిలోకి వ్యాప్తి చెందడం జరుగుతుంది. దీంతో భయానక వాతావరణం నెలకొనడంతో చుట్టుపక్కల ప్రజలు వారి ఆరోగ్యం పట్ల దిగ్భ్రాంతి చెందుతున్నారు, పశువులు, పక్షులు ఎలా జీవిస్తాయి అన్న దానిపైన ఆలోచనలో పడ్డారు, రేపటి భవిష్యత్తుపై భయాందోళనకు గురవుతున్నారు, ఇదే తరహాలో కాలుష్యం వ్యాప్తి చెందితే పరిసర ప్రజల ఆరోగ్యాలకు ముప్పు కలుగుతుందని ప్రజల ఆరోగ్య పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుందని జంతువులు వ్యాధుల బారిన పడతాయని పరిసర ప్రాంత ప్రజలు వారి బాధను వ్యక్తం చేస్తున్నారు.

నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని ఎల్బి కన్వెన్షన్ హాల్ లో బోత్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా ఓ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు బైంసా బిఆర్ఎస్ నాయకులు రావుల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

*-బైంసా, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):*

# రాజకీయాలకు అతీతంగా గ్రామ దేవతల ఉత్సవాలు

- అమ్మవారి జాతర మహోత్సవానికి ముహూర్తపురాట
- హాజరైన ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం అనపర్తి లో సంక్రాంతి సందర్భంగా అనపర్తిలో జరిగే వీరుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవానికి ముహూర్తపురాట మంచి చేసే కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలు భారతీయ సంస్కృతికి ప్రతీకలు. పూర్వకాలంలో అనేక వర్గాల మధ్య వైరుధ్యాలు, కులమతాల మధ్య విద్వేషాలు ఉండటం, పొట్టి శ్రీరాములు వంటి వారు దళితులకు ఆలయ ప్రవేశం కల్పించాలని నిరాహార దీక్షలు చేయడం వంటివి ఉండేవి ప్రజలంజరూ కలిసికట్టుగా నడవాలనే ఉద్దేశ్యంతో, ప్రజల మధ్య వైరుద్యాలను రూపు మాపాలనే ఉద్దేశ్యంతో గ్రామ దేవతల ఉత్సవాలను ఏర్పాటు చేసేవారని ఆయన గుర్తు చేశారు. మిగిలిన దేవతల ఆలయాల గర్భాలయాలలోకి భక్తుల ప్రవేశం ఉండదు. కానీ గ్రామదేవతల ఆలయాల గర్భాలయంలోకి ప్రవేశించి అమ్మవార్ల విగ్రహాలను స్పృశించే అవకాశం కల్పించారని ప్రజల మధ్య ఐకమత్యం వర్ధిల్లాలి అందరూ కలిసికట్టుగా ఉత్సవాలు జరుపుకోవాలనే బ్రహ్మాండమైన ఆలోచనతో నాడు పూర్వికులు గ్రామదేవతల వ్యవస్థని ఏర్పాటు చేసారని ఉత్సవాల తత్వం తెలుసుకుని ప్రవర్తించాలి తప్ప స్వంత ప్రయోజనాల కోసం వాడుకోవడం పెద్ద తప్పు అని అనపర్తిలో వీరుళ్ళమ్మ గానీ, బాపనమ్మ ఉత్సవాలు గానీ అనేక సంవత్సరాలుగా జరుగుతున్నాయి. గత ఐదేళ్ళుగా ఉత్సవాల అసలు ఉద్దేశ్యం ప్రక్కనబెట్టి రాజకీయాలు చొప్పించడం దారుణమైన విషయంగా మారింది అన్నారు. అమ్మవారి ఆరాధన ప్రధాన విషయం అయితే ఇక్కడ ఒక వ్యక్తి ఆరాధన, ఒక పార్టీ ఆరాధనకు ప్రాధాన్యం ఇవ్వడం క్షమించరానిదని గత పాలకులు ఉత్సవ కమిటీపై ఒత్తిడి తీసుకువచ్చి ఉత్సవాలను తమ పార్టీ ప్రచారానికి వినియోగించుకోవడం జరిగింది అన్నారు కొంతమంది వ్యక్తులను పిలవక పోవడం, కొంతమంది వ్యక్తులు, పార్టీలను ఇక్కడకు రాకూడదు అని ఆంక్షలు పెట్టడం అంటే అమ్మవారికి కూడా అపచారం చేసినట్లుగా భావించాలి. గత ఐదేళ్ళుగా అనపర్తి నియోజకవర్గంలో ఏ ఆలయానికి కూడా ప్రతిపక్ష పార్టీ నాయకులను రాకూడదు అనే దుష్టరాజకీయం నాటి పాలకులు చేయడంతో ప్రజలలో అనేక అపోహలు ఏర్పడ్డాయి. విధిలేని పరిస్థితులలో ఉత్సవ కమిటీలు కూడా వారి ఆజ్ఞలకు తలవంచడం జరిగిందన్నారు.వ్యక్తి ఆరాధన అంటే భగవంతునికి అపచారం చేసినట్లే. తెలిసి చేసారో తెలియక చేసారో ఉత్సవంలో ఒక వ్యక్తి పోటో పెట్టి చుక్కల్లోకెక్కినాడు అని పాడితే ప్రజలు నిజంగానే చుక్కలు చూపించడం జరిగిందని ఉత్సవ నిర్వహణ కొందరు వ్యక్తులకో లేక కమిటీలకో లాభాలు చేకూర్చే విధంగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయాలని జాతరలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో దోపిడీపై గత యేడాది మేము ప్రస్తావించడం జరిగిందని ఇవన్నీ సంపూర్ణంగా చర్చించిన తర్వాత మాత్రమే నేను ఈ కార్యక్రమానికి ముందుకు రావడం జరిగింది. వినోద కార్యక్రమాలలో ధరలు ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఎటువంటి అవకతవకలు లేకుండా ఉత్సవం జరిపించేందుకు వీరుళ్ళమ్మ ఉత్సవ కమిటీ ముందుకు రావడం జరిగిందన్నారు. ప్రజలందరికీ విజ్ఞప్తి చేసేదొక్కటే, ఇక్కడ రాజకీయాలకు గానీ కులమతాలకు గానీ అతీతంగా అమ్మవారి ఉత్సవం జరగాలని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కోరారు. అందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల గ్రామ ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అహ్మద్ గూడ చౌరస్తా లో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం

**దమ్మాయిగూడ, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** పార్లమెంటు సమావేశాల్లో డిసెంబర్ 17వ తేదీన బాబా సాహెబ్ అంబేద్కర్ ని హేళన చేస్తూ అవమానకరంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమితాషా క్షమాపణ చెప్పాలనీ, అలాగే ఆయనను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని కోరుతూ ఆర్జీకే కాలనీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్ గూడ చౌరస్తా లో అమిత్ షా దిష్టి బొమ్మ ను దహనం చెయ్యడం జరిగింది. మనువాదులు ఎన్ని ఆటంకాలు సృష్టించిన బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకుంటా మని మాల మహానాడు తరుపున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణుగోపాల్, జాతీయ మాల మహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, కాలనీ మాల సంఘం అధ్యక్షుడు మోతే రాజేంద్ర ప్రసాద్, సలహాదారులు యాట రాజు, ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ, వర్కింగ్ ప్రసిడెంట్ నాగరాజు, కోశాధికారి చెన్నయ్య, సంఘం పెద్దలు దిలీప్ కుమార్, పాడుగుల చంద్రమౌళి, మహేందర్, సభ్యులు రాధ కృష్ణ , వేంకటేశ్వర రావు, గౌతమ్, దుబాయ్ రాజు, అప్పారావు, శ్రీనివాస్, సందీప్ కుమార్, జయమయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతి న్యాయస్థాపన కోసం ఎంపీజేలో చేరాలి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** శాంతి న్యాయస్థాపన కోసం ఎంపీజే లో చేరాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మున్సిపల్ గాంధీ పార్కు దగ్గర జాయిన్ ఫర్ ఎంపీజే మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ శాంతి న్యాయస్థాపన కోసం ఎంపీజే లో చేరాలని ఉద్యమం చేపట్టామని, స్త్రీ పురుషులందరూ శాంతి స్థాపన కోసం యంపీజే సంస్థలో చేరవచ్చని, దేశ నిర్మాణానికి, సమాజ నిర్మాణానికి న్యాయ వ్యవస్థను సరళంగాను, చౌకగాను చేసి మానవ హక్కులను కాపాడటకు దేశంలో వివిధ మతాల మధ్య సోదరా భావం నెల కొల్పడం, శాంతి భద్రతలను కాపాడం, మత, భాష సాంస్కృతిక వర్గాల హక్కులను కాపాడడం, సామాజిక హెచ్చుతగ్గులు, ఆర్థిక దౌర్జన్యాలు, అన్యాయాలను అరికట్టడం, పేదరికం, అనారోగ్యం, అజ్ఞానాలను నిర్మూలించడం, సమాజంలో స్త్రీలకు సరైన నియమబద్ధమైన స్థానం కల్పించడం, దేశంలో ప్రజాస్వామ్య విలువలను పటిష్టపరచడం, ఫాసిజాన్ని అరికట్టడం, ప్రభుత్వం, పాలన యంత్రాంగాలను వాటి బాధ్యతల పట్ల జాగృత పరచడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. సుందర సమాజ నిర్మాణం కోసం భారతీయులు ఎవరైనా ఎంపీజే లో చేరవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, కార్యదర్శి మహమ్మద్ రఫీ, మీడియా కార్యదర్శి అస్లాం, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు రవి, ముక్తయార్, సయ్యద్, ఇర్ఫాన్ సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**జవహర్ నగర్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్జికె కాలనీలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత ముదిరాజ్ ఆధ్వర్యంలో గంజాయి,డ్రగ్స్వల్లకలిగేనష్టాలపైఅవగాహనస దస్సునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ విచ్చేసి గంజాయి,డ్రగ్స్ వల్లకలిగే నష్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడిభవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్కు అలవాటు పడితే మనస్సు మన ఆధీనంలోఉండదన్నారు.అలాంటివారికికౌన్సెలింగ్ ఇప్పించాలన్నారు.గంజాయినిఅమ్మేవారిపైనిఘాపెట్టిపోలీస్ కుపట్టించలన్నారు.విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకునిచదవిఉన్నత శిఖరాలు చేరికోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు రామ రావు, కీసర మండల్ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ యాదగిర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత సంస్థ సేవా నిరతి ప్రశంసనీయం

## మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** మానవత స్వచ్ఛంద సేవ సంస్థ సేవా నిరతి ప్రశంసనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వెంకటేశ్వర్ల పేటలోని సరస్వతి విద్యమందిరం ప్రాంగాణంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మరియు కడప జిల్లాలోని పలు ప్రాంతాలలో శారీరకంగా కాలు చేతులు పొగట్టుకొని ఇబ్బందులు పడుతున్న పలువురిని గుర్తించి వారి సంస్థ ఆధ్వర్యంలో పలువురి దాతల సహకారంతో కాలు చేతులు అమర్చే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఇంతటి గొప్ప కార్యాలకు శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషకరమైందని తెలిపారు. కాలు చేతులు పొగట్టుకొని బాధపడుతున్న వారికి వీరి సహాయం మరో జీవితాన్ని అందించడమని వివరించారు. అంతే కాకుండా సమాజాసేవ చేయాలానే ఒక మంచి ఉద్ధేశంతో నాడు రామచంద్రారెడ్డి ఈ మానవత స్వచ్ఛంద సేవ సంస్థను స్థాపించడం నేడు ఈసంస్థ దాదాపు 125 ప్రాంతాలలో విశేష సేవ కార్యక్రమాలు చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాంతీయ అధ్యక్షులు కళావతి, విజయలక్ష్మి, సన్నుతి శ్రీను, దాతలు శేగిరెడ్డి గంగిరెడ్డి, సంస్థ సభ్యులు పలువురు దాతలు పాల్గొన్నారు.

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మనవడి అన్నప్రాశన వేడుకకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు.

*-ఖమ్మం, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):*

## ఏడవ రోజు వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** పట్టణంలోని వైష్ణవాలయాలలో ధనుర్మాస ఉత్సవాలు ఆదివారం ఏడవ రోజు వైభవంగా నిర్వహిస్తున్నారు. స్థానిక పాత మార్కెట్ లోని లలితా దేవి, రతనాల వెంకటేశ్వర స్వామి (అన్నా చెల్లెలు) ఆలయంలో ముందుగా ఆలయ మూలవిరాట్టు లకు గోదాదేవి, రంగనాథ స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక గో క్షీర, పంచామృత అభిషేకం, పుష్పాలంకరణ, పూజలు, తిరుప్పావై కీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలి రోజు పెద్ద ఎత్తున భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# మానవత స్వచ్ఛంద సేవ సంస్థ సేవా నిరతి

## మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** మానవత స్వచ్ఛంద సేవ సంస్థ సేవా నిరతి ప్రశంసనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వెంకటేశ్వర్ల పేటలోని సరస్వతి విద్యమందిరం ప్రాంగాణంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మరియు కడప జిల్లాలోని పలు ప్రాంతాలలో శారీరకంగా కాలు చేతులు పొగట్టుకొని ఇబ్బందులు పడుతున్న పలువురిని గుర్తించి వారి సంస్థ ఆధ్వర్యంలో పలువురి దాతల సహకారంతో కాలు చేతులు అమర్చే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవ సంస్థ వారు ఇంతటి గొప్ప కార్యాలకు శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషకరమైందని తెలిపారు. కాలు చేతులు పొగట్టుకొని బాధపడుతున్న వారికి వీరి సహాయం అందించడమని వివరించారు. అంతే కాకుండా సమాజాసేవ చేయాలానే ఒక మంచి ఉద్దేశంతో నాడు రామచంద్రారెడ్డి ఈ మానవత స్వచ్ఛంద సేవ సంస్థను స్థాపించడం నేడు ఈసంస్థ దాదాపు 125 ప్రాంతాలలో విశేష సేవ కార్యక్రమాలు చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రాంతీయ అధ్యక్షులు కళావతి, విజయలక్ష్మి, సన్నుతి శ్రీను, దాతలు శేగిరెడ్డి గంగిరెడ్డి, సంస్థ సభ్యులు పలువురు దాతలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా బిజెపి బూత్ కమిటీల ఎన్నిక

### పోచారం బిజెపి మున్సిపల్ అధ్యక్షులు నానావత్ సురేష్



**ఘట్ కేసర్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** బిజెపి కమిటీలలో పనిచేయడానికి స్వచ్ఛందంగా యువత ముందుకు వస్తున్నారని బిజెపి పార్టీ పోచారం మున్సిపల్ అధ్యక్షుడు నానావాత్ సురేష్ నాయక్ అన్నారు. ఆదివారం పోచారం మున్సిపాలిటీ పరిధిలో నారపల్లి అన్నోజిగూడ పోచారం బూత్ కమిటీలను అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార పెల్లి పోచారం అన్నోజూడా బూతు నంబర్లు 368, 369, 370,362 ,351 బూత్ కమిటీ అధ్యక్షులుగా పల్లె బిక్షపతి శ్రీనివాస్ రెడ్డి కనకచారి సురేష్ లను నియమించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం ఆయన వారికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గొర్ల కాపర్ల సెల్ కో కన్వీనర్ గొంగళ్ల రాజు రమేష్ లు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంరతి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 57వ డివిజన్ రమణ గుట్టలో టీయూఎఫ్ఐడీసీ నిధులు 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు, రోడ్డుకు భూమి ఇచ్చిన మదన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణం బాగా ఉంటే భూముల ధరలు పెరుగుతాయని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు పేదలకు సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్రాంతి నుంచి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, హౌసింగ్ శాఖ మన జిల్లా మంత్రి దగ్గర ఉంది కాబట్టి ఖమ్మంలో అధికంగా కేటాయింపు ఇవ్వాలని, నగరంలో జనాభా పెరిగిందని పేదలు ఎక్కువగా ఉన్నారని, ఇక్కడ అధికంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. డివిజన్ ల వారీగా అవసరమైన చోట నూతన రోడ్లు, డ్రైయిన్లు మంజూరు చేస్తున్నామని, వీటిని నాణ్యతతో నిర్మించి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా అధికారులు పని చేయాలని అన్నారు. రహదారుల వెంట, ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరుగుతుంటే మొదటి స్థాయిలోనే అధికారులు అరికట్టాలని, లేనిపక్షంలో అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో పారిశుద్ధ్య చర్యలు మరింత మెరుగ్గా అమలు కావాల్సిన అవసరం ఉందని, కార్పొరేటర్లు బాధ్యత తీసుకొని తమ డివిజన్ లు అందంగా తీర్చిదిద్దాలని, అవసరమైన చోట మొక్కలు ఏర్పాటు చేసి సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. 57వ డివిజన్ లో నూతనంగా అంగన్వాడీ కేంద్రం మంజూరు చేస్తామని, ఇక్కడ అవసరమైన విద్యుత్ స్తంభాలు, అవసరమైన ప్రజలకు విద్యుత్ మీటర్లు ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు అవుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్లు కూడా ప్రారంభమయ్యాయని, నిన్న కల్లూరు లో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించామని అన్నారు. చక్కని ఎమ్మెల్యేను ఎన్నుకున్నారని, సమయాన్ని వృథా చేయకుండా నిరంతరం ప్రజల కోసం మంత్రి తుమ్మల పాటు పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, 57వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ రఫీద బేగం, కార్పొరేటర్ కమర్తపు మురళి, ప్రజాప్రతినిధులు, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజినీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఓటుతో అధ్యక్షుడిగా ఎన్నికైన హరిప్రసాద్

**ఘట్ కేసర్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఒక్క ఓటుతో అధ్యక్షుడిగా ఎన్నికైన బెజ్జంకి హరి ప్రసాద్ రావు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సాంస్కృతి టౌన్షిప్ లో అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నాడు పోలీసుల గట్టి బందోబస్తు మధ్య ఉదయం 8:00 గంటలకు ప్రారంభమై ఓటింగ్ మధ్యాహ్నం మూడు గంటల వరకు ఓరా వారిగా కొనసాగింది. అనంతరం లెక్కింపు కార్యక్రమం 9 గంటల వరకు కొనసాగింది. నువ్వా నేనా ఎదురు చూపుల మధ్య బెజ్జంకి హరిప్రసాద్ రావు ఒక్క ఓటుతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వరకు ముగిసాయి.

## వైభవంగా కాల బైరవుని బ్రహ్మోత్సవాలు

### హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లో కొలువు దీరిన శ్రీస్వయంభు కాలబైరవ జయంతి బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, గోపూజ, యాగశాల ప్రవేశం, దీపారాధన, శ్రీ లక్ష్మి గణపతి నవగ్రహా, వాస్తు క్షేత్రపాలక యోగిని, అష్టకాల బైరవ మంటప ఆరాధన, అష్టోత్తర కలశస్థాపన, అగ్ని ప్రతిష్టాపన, శ్రీ స్వయంభు కాల బైరవస్వామి మహాభిషేకం, అలంకరణ, హారతి, అన్నప్రసాద వితరణ, గణపతి పూజ, అష్టకాల బైరవ మంత్ర హవనం, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనం కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నయ్య ఆధ్వర్యంలో కొనసాగాయి. బ్రహ్మోత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కంచమీద శివయ్య ,పూజల లక్ష్మణ్ ఈగ సంతోష్ ,శామీర్పేట్ వినోద్ రెడ్డి ఉపేందర్,పూజల ప్రభాకర్ శామీర్పేట్ రాకేష్ రెడ్డి, నిరంజనాచారి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, జట్టా కిషోర్, సూరం శంకర్ లతోపాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## గోల్నాక బ్రిడ్జ్ వద్ద ప్రభుత్వ భూమి కబ్జా

### యదేచ్ఛగా స్క్రాప్ వ్యాపారం

### చర్యలకు వెనుకాడుతున్న జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ అధికారులు

**అంబర్‌పేట, డిసెంబర్ 22(నిఘా న్యూస్):** గోల్నాక బ్రిడ్జ్ వద్ద హుస్సేన్ సాగర్ వరద నీటి కాలువను అనుకొని ప్రభుత్వ స్థలం కబ్జా గురైన జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 అధికారులు, రెవెన్యూ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదనే ఆరోపణలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. ఈ బ్రిడ్జిని ఆనుకొని ఉన్న రెండు మడిగేలను ఓ వ్యక్తి అద్దెకి తీసుకుని గత కొంతకాలంగా స్క్రాప్ దుకాణాన్ని నడుపుతున్నాడు.

అయితే మడిగేలు ముందు ఉన్న 75చదరపు గజాల స్థలంపై కన్నేసిన సదరు స్క్రాప్ వ్యాపారి మెల్లమెల్లగా అక్కడ స్క్రాప్ పెడుతూ కబ్జా చేశాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కోసం వదిలిన ప్రభుత్వ స్థలాన్ని వ్యాపారి కబ్జా చేసి అక్కడ ఇనుప సామాగ్రి, చెక్క తలుపులను పెట్టి విక్రయిస్తున్నాడని వారు తెలిపారు. వరంగల్ జాతీయ రహదారిని ఆనుకొని దర్జాగా ఈ కబ్జా పర్వం కొనసాగుతున్న సంబంధిత అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలం కబ్జాపై ఎవరైనా ప్రశ్నిస్తే స్క్రాప్ వ్యాపారి వారిపై దౌర్జన్యానికి తెగబడుతున్నాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కబ్జా విషయమై గతంలో పలుమార్లు జిహెచ్ఎంసి సర్కిల్-16,అంబర్ పేట రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుండి పరిరక్షిస్తామని ప్రభుత్వం ఒకపక్క చెబుతుండగా, ఇక్కడి అధికారులు మాత్రం కనుల ముందు జరుగుతున్న కబ్జాపై స్పందించక పోవడం పలు అనుమానాలకు తావిస్తుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారు స్పందించి తగిన చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చెర నుంచి విడిపించాలని ప్రజలు కోరారు.

## ఇంటర్నేషనల్ ట్రోబాల్ పోటీలకు ప్రసన్న ఎంపిక

**మేడ్చల్, డిసెంబర్ 22(నిఘా న్యూస్):** ఇంటర్నేషనల్ ట్రో బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ఇండియా తరపున మేడ్చల్ ప్రాంతానికి చెందిన కత్తి ప్రసన్న కుమారి ఎంపిక కావడం చాలా సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మేయర్ అజయ్ యాదవ్ అన్నారు. మేడ్చల్ ఏ బ్లాక్ ఎస్సి సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ ఆధ్వర్యంలో వజ్రేస్ యాదవ్ నివాసంలో ప్రసన్న కుమారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ ప్రాంతం చెందిన అమ్మాయి ఎంతో కష్టపడి చిన్న వయసులో ట్రోబాల్ అంతర్జాతీయ స్థాయిలో గెలుపొంది, ఈ నెల డిసెంబర్ 24 నుండి 28 వరకు జరగబోయే ఇండియా ట్రోబాల్ పోటీలో ఆడేందుకు తమిళనాడులోని ఉసురు జిల్లాకు వెళ్తున్నందుకు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.

ప్రసన్న గతంలో కూడా నేషనల్, ఇంటర్నేషనల్, అంతర్జాతీయ స్థాయిలో, ఆడి ఎన్నో పథకాలు సాధించిందని తెలంగాణ రాష్ట్ర ట్రోబాల్ జుట్టుకి కెప్టెన్‌గా కూడా వ్యవహరించిందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో పథకాలను సాధించాలని, ఇలాంటివారిని ప్రోత్సహిస్తే మరికొందరు ఇలాంటి ఆటలపై మక్కువ చూపుతారన్నారు. అలాగే ట్రో బాల్ ఛాంపియన్, కత్తి ప్రసన్న కుమారికి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ ఎస్సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ 5వ వార్డు యువ నాయకులు కుండ భానుచందర్, శ్యామ్ రావు, కుండ ప్రవీణ్ కుమార్, కొమ్ము రాజు, వినయ్, స్టాలిన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన హనుమాన్ దేవాలయం

- కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని భక్తుల ఆందోళన
- దేవాలయ పునర్నిర్మాణంపై మాటతప్పిన అంబర్ పేట దేవస్థాన సేవా సమితి
- దేవాలయ పునర్నిర్మాణ కమిటీ వేసి కాలయాపన

**అంబర్‌పేట, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** అంబర్ పేట గ్రామ నడిబొడ్డున దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన బుర్జుగల్లీలోని హనుమాన్ టెంపుల్ పునర్నిర్మానంపై దేవస్థాన సేవా సమితి పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలు సర్వత్రా వెల్లు వెత్తుతున్నాయి. గతంలో దేవస్థాన సేవా సమితికి ఎన్నికైన పలు కమిటీలు ఈ హనుమాన్ టెంపుల్ పునర్నిర్మాణపై ఇచ్చిన హామీలను తుంగలో తొక్కాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం దేవస్థాన సేవాసమితికి ప్రాతినిధ్యం వహిస్తున్న శంకర్ గౌడ్ ప్యానల్ సైతం ఎన్నికలకు ముందు తమను గెలిపిస్తే ఎన్నికైన వెంటనే హనుమాన్ టెంపుల్ ను పునర్ నిర్మిస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. ఈ ప్యానల్ గెలిచి దాదాపు ఏడాదిన్నర గడుస్తున్న శిథిలావస్థకు చేరిన హనుమాన్ టెంపుల్ పునర్నిర్మాణంపై నిర్ణయం తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దాదాపు 100ఏళ్ల క్రితం నిర్మించిన బుర్జుగల్లీలోని హనుమాన్ దేవాలయం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని కూలిపోవడానికి సిద్ధంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా అంబర్ పేటలోని అన్ని వర్గాల ప్రజల నుంచి ఒత్తిడి పెరగడంతో దేవస్థాన సేవా సమితి అంబర్ పేట ప్రధాన రహదారిపై ఉన్న బొడ్రాయి (పోత లింగన్న) దేవాలయాన్ని పునర్ నిర్మించిందని గ్రామస్తులు గుర్తు చేశారు. అయితే బుర్జుగల్లీలోని హనుమాన్ టెంపుల్ పునర్నిర్మానం విషయంలో మాత్రం దేవస్థాన సేవా సమితి పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎనిమిది నెలల క్రితం హనుమాన్ టెంపుల్ పునర్ నిర్మాణంపై ఓ కమిటీని వేసిన దేవస్థాన సేవా సమితి ఇంతవరకు పనులను మొదలు పెట్టలేదని వారంటున్నారు. దేవాలయంలోని పురోహితులతో చర్చిస్తున్నామంటూ దేవస్థాన సేవా సమితి నెలల తరబడి కాలయాపన చేస్తుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దసరా,బోనాల పండుగలు వచ్చినప్పుడు, దేవస్థాన సేవా సమితికి ఎన్నికలు జరిగినప్పుడు మాత్రమే వారికి హనుమాన్ టెంపుల్ గుర్తుకొస్తుందని, ఆ తర్వాత ఈ టెంపుల్ పునర్ నిర్మాణాన్ని విస్మరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలు,పూజలు, హోమాల సందర్భంగా భక్తుల నుండి అంబర్ పేట దేవస్థాన సేవాసమితికి పెద్ద ఎత్తున విరాళాలు వస్తున్నా, ఇచ్చిన హామీ ప్రకారం హనుమాన్ టెంపుల్ పునర్ నిర్మాణం పై దృష్టి సారించక పోవడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు

పేర్కొన్నారు. ఇప్పటికైనా అంబర్ పేట గ్రామ పెద్దలు, దేవస్థాన సేవా సమితి స్పందించి హనుమాన్ టెంపుల్ పునర్నిర్మానంపై వెంటనే నిర్ణయం తీసుకుని పనులు మొదలు పెట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ధర్మపురి అరవింద్

### అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపాలని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేసే అభివృద్ధి కార్యక్రమాలు జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి పనుల ప్రతిపాదనల పై చర్చించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జగిత్యాల పట్టణం జిల్లాగా మారిన తర్వాత జిల్లా హెడ్ క్వార్టర్ వేగవంతంగా అభివృద్ధి చెందుతూ అన్ని వైపులా విస్తరించింది. ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ ద్వారా ఐదు చెరువులు ముప్పల చెరువు, కండ్లపల్లి చెరువు, మోతె చెరువు, చింతకుంట, లింగం చెరువు వంటి చెరువుల్లోకి మురుగునీరు చేరడంతో నీటి వనరులు కలుషిత మవుతున్నాయి.జగిత్యాల పట్టణ పారిశుద్ధ్యం దృష్ట్యా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అవసరమని, మురుగునీటి శుద్ధి ప్లాంట్ అవసరమని కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. పట్టణాన్ని అమృత్-2 ప్లాన్ క్రింద ప్రతిపాదించి, భూగర్భ డ్రైనేజీకి ఏర్పాటు చేయవలసిందిగా, జగిత్యాల పట్టణంలో స్వచ్ఛ భారత్ అభియాన్ క్రింద యస్ టి పి మంజూరు కోసం ప్రతిపాదించవలసిందిగా కోరారు. నవోదయ కేంద్రీయ విద్యాలయం మంజూరు విషయం గురించి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో బీర్ పూర్ మండలంలో ఏకలవ్య పాఠశాల ఏర్పాటుకు,బీర్ పూర్ మండలం లో కేజిబివి పాఠశాలకు స్థలం,నిధుల కేటాయింపు ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది. జగిత్యాల రూరల్ మండలానికి కేజిబీవీ పాఠశాల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని జగిత్యాల నియోజకవర్గంలో క్రిషి విజ్ఞాన

కేంద్రం ఏర్పాటు చేయాలని నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా చల్ గల్ వాలంతరి క్షేత్రం లో ఏర్పాటు చేయాలని అల్లి పూర్ ను మండలంగా గతంలో ప్రతిపాధించడం జరిగింది. మండలం గా ఏర్పాటు చేయాలని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని నీ జగిత్యాల మున్సిపల్ లో విలీనం చేయాలని జగిత్యాల అర్బన్ ,రూరల్ మండలంను పునర్విభజన చేయాలని కోరారు. ఇటీవల దిల్లి లో కేంద్ర గృహ నిర్మాణ ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిదులు మంజూరు చేయాలని కోరగా రాష్ట్రం నుండి ప్రతి పాధనలు పంపాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,ఎంపి ధర్మపురి అరవింద్ కు సూచించిన కేంద్ర మంత్రి.ఈ సందర్భంగా అభివృద్ధి పనుల ప్రతిపాదనలు కేంద్రానికి పంపడం గురించి చర్చించారు.

# గవర్నర్ తో విద్యార్థుల ముఖాముఖి

- గురుకుల పాఠశాలలు విజ్ఞాన సంపదకు నిలయాలు
- క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అదిరోధించాలి
- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**సంగారెడ్డి, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** గురుకుల పాఠశాలలు విజ్ఞాన సంపదకు నిలయాలని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువు కోని ఉన్నత శిఖరాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు.ఆదివారం మెదక్ జిల్లా కుల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో పర్యటించి విద్యార్థినులతో ముఖాముఖి చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. మొదట గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు కళాశాల విద్యార్థినులు గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ విద్యార్థుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. తాను బ్యాడ్మింటన్ క్రీడను ఇష్టపడతానని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తన ఆదర్శమని చెప్పారు. పుస్తకాలతో స్నేహం విద్యార్థులు పెంచుకోవాలన్నారు. విద్యార్థుల అడిగిన ప్రశ్నలు తనను ఎంతో ఆనంద%శీ% వ్యక్తం కలిగించాయని తెలిపారు. గురుకుల పాఠశాలలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదలన్నారు.విద్యతోనే సమాజ

పురోగతికి దారి పేర్కొన్నారు.పాఠశాలలు దేవాలయాల వంటివని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ, మంచితనం, నాగరికతను అలవర్చుకోవాలని సూచించారు.

అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధిలో రెసిడెన్షియల్ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు .అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలను ప్రశంసిస్తూ, పట్టుదలతో లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు.కార్యక్రమం అనంతరం గవర్నర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీ అలుగు వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీలో ఓ నిండు ప్రాణం బలి

### గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్ కారణంగానే ఒకరి మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలని ఆరోపణలు

### బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్

**మద్దూర్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** మద్దూరు మండల కేంద్రంలో ఉన్న సిద్ధి వినాయక హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో రాత్రి సమయంలో సిలిండర్ పేలి ఓ నిండు ప్రాణం బలయింది. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం మహబూబ్నగర్ జిల్లా ఆసుపత్రి కి తరలించారు. స్థానిక పోలీసుల వివరాల ప్రకారం హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అక్రమ రీఫిలింగ్ చేసి హైదరాబాదుకు సిలిండర్లను విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నిన్న రాత్రి గోదాంలో ముగ్గురు కార్మికులు అక్రమ రీ ఫీలింగ్ చేస్తున్న సందర్భంలో సిలిండర్ పేలి నరేష్ మృతి చెందాడని.

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారని తెలిపారు. మృతుడు గుండుమల్ గ్రామానికి చెందిన వ్యక్తిగా, మరొకరు అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి కృష్ణ, కోయిలకొండ మండలం అవంగపట్నం గ్రామానికి చెందిన నవీన్ గా పోలీసులు గుర్తించారు. మృతుడు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సిద్ధి వినాయక హెచ్.పీ గ్యాస్

ఏజెన్సీ నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఇట్టి ఘటన జరిగిన గోడౌన్ ను జిల్లా సీపీఎం బృందం సందర్శించి నిజానిజాలు పరిశీలించారు.

ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్,అంజిలయ్య గౌడ్, డివైఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ మహమ్మద్ అలీ, మాట్లాడుతూ వ్యాపార సిలిండర్ లను తెచ్చి వాటి నుండి ఇతర సిలిండర్ లు నింపి ఇతర ప్రాంతాలకు ఎక్కువ ధరకు అక్రమ వ్యాపారం చేస్తూ అక్రమ అర్జనకు అలవాటు పడ్డ వ్యాపారుల మీద జిల్లా పౌర సరఫరాల శాఖ, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ లోపం కారణంగానే నిరుద్యోగ అమాయక యువకులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు.సంబంధిత గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం మీద హత్య యత్నం కేసు నమోదు చేసి ఇలాంటి ఘటనలకు అవకాశం ఇచ్చిన సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకోవాలని అన్నారు. సీఎం సొంత నియోజకవర్గం లో ఇలాంటి ఘటన జరగడం పట్ల సీఎం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్ కుమార్ గౌడ్, బాలప్ప, మహాముద్ అలీ హన్మంతు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల్లో... 26 మంది విద్యార్థుల బలవన్మరణం

- అందుబాటులో ఉన్న సమాచారం ఇంతేనంట
- సహ చట్టం ఆధారంగా యూత్ ఫర్ యాంటీ కరప్షన్ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** కార్పోరేట్ చదువుల ఒత్తిడి భరించలేక తెలంగాణలో విద్యార్థుల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చదువుల పేరిట వారి బంగారు భవిష్యత్తును చిదిమేస్తున్నారు. లక్షలకు లక్షలు ఫీజులు తీసుకుంటూనే విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2020నుంచి 2024నవంబర్ వరకు ప్రైవేట్ ఇంటర్ కళాశాలలో ఎంతమంది విద్యార్థినీ, విద్యార్థులు ఆత్మహత్య చేసుకొని చనిపోయారు. సంవత్సరాల వారీగా, ప్రైవేట్ కళాశాలల వారీగా పేర్లతో సహా సంఖ్యాపరంగా పూర్తి వివరాలు అందించగలరని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ తెలంగాణ ఇంటర్‌మీడియట్ బోర్డుకు సమాచారహక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసింది. ఇంటర్ మీడియట్ బోర్డు ఇచ్చిన సమాచారం చూస్తే ఆశ్చర్యపోయేలా ఉంది.తమ దగ్గర జిల్లా అధికారులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ఇస్తున్నామని తెలిపారు.

చనిపోయినట్లుగా ఇంటర్ మీడియట్ బోర్డు పిఐవో సమాచారం ఇచ్చారు. 2024లోనే రంగారెడ్డి, మేడ్చల్ పరిధిలో విద్యార్థుల ఆత్మహత్యలు కేసులు బాగా పెరిగాయి. కాని వీరు మాత్రం రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో 12మంది చనిపోయినట్లుగా సమాచారం ఇచ్చారు.

| | |
|---|---|
| అదిలాబాద్‌లో | 1 |
| హన్మకొండలో | 4 |
| ఖమ్మంలో | 2 |
| సిద్దిపేటలో | 2 |
| సంగారెడ్డిలో | 2 |
| సూర్యాపేట | 1 |
| మహబూబ్‌నగర్ | 2 |
| రంగారెడ్డి | 5 |
| మేడ్చల్ | 7 |

### విద్యార్థుల మరణాలు లెక్క ఉండదా..

కార్పోరేటు కళాశాలల ఒత్తిడిలకు, ఆగడాలకు ఎంతోమంది విద్యార్థులు నేలరాలిపోతున్నారు.. ఈ సంవత్సరంలోనే హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ పరిధిలో పదుల సంఖ్యలో విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. వీరు చదువులు, ర్యాంకుల పేరుతో విద్యార్థుల ప్రాణాలను బలితీస్తున్నారు. 2020 నుంచి 2024 వరకు తెలంగాణ రాష్ట్రంలో ఎంతమంది విద్యార్థులు కార్పోరేటు కాలేజీలలో ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రశ్నిస్తే అందుబాటులో ఉన్న సమాచారమే ఇస్తున్నామని చెప్పడం ఇంటర్ మీడియట్ బోర్డుకు విద్యార్థుల ప్రాణాలంటే ఎంత విలువ ఉందో అర్థమైపోతుంది.

## మీనాక్షి టవర్స్ 15వ అంతస్తులో అగ్ని ప్రమాదం

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** మాదాపూర్‌లో ఇటీవల వరుస అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిన్న సత్య ఎలిక్జర్‌లో అగ్నిప్రమాదం జరిగిన విషయం విదితమే. తాజాగా ఖానామెట్‌లోని మీనాక్షి టవర్స్ అగ్ని ప్రమాదం. చోటు చేసుకున్నది. షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో ఒక్కసారిగా 15వ అంతస్తులో మంటలు చెలరేగాయి. దీంతో మాదాపూర్ పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని సమాచారం.

## బెన్ ఫిట్ షోలు ఉండాల్సిందే

### పుష్ప-2 పై పల్లా కీలక వ్యాఖ్యలు

**విశాఖపట్నం, డిసెంబర్ 22 (నిఘా న్యూస్):** అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 బెనిఫిట్ షో పై ఏపీ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం విశాఖలో మాట్లాడుతూ బెనిఫిట్ షోలు వేయకూడదు అనేదానికి తాను వ్యతిరేకమని సినిమా పైరసీ పెరిగిపోతుందని అందుచేత బెనిఫిట్ షో వేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కూడా ముందుచూపుతో వ్యవహరించాలని ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకోకుండా ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com